# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 12 | సంచిక : 224 | ఆదివారం 05-01-2025 | పేజీలు : 12 | వెల-6




## 20 కోట్ల భూమి హాంఫట్

బతికున్న వ్యక్తి
చనిపోయినట్లుగా
మరణ ధ్రువీకరణ పత్రం సృష్టి
ఆపై అధికారుల సంతకాలు
ఫోర్జరీ చేసి వేరొకరికి
రిజిస్ట్రేషన్

సబ్ రిజిస్ట్రార్, సిబ్బందితో
బాధితుల వాగ్వాదం,
బైఠాయించిన బాధితుడు



**పట్టణంలో రూ.20 కోట్ల భూమిని కాజేశారు. మండగిరిలో నివాసముం టున్న ఎగ్గటి ఈశ్వరప్పకు బైపాస్ సమీపంలోని సర్వే నెంబర్ 321-ఏలో 6.51 ఎకరాల్న భూమి వారసత్వంగా వచ్చింది.** నేషనల్ హైవే పొలంలోనే వెళ్లడంతో భూమి ధరలు పెరిగి పోయాయి.

మార్కెట్‌లో ఎకరా రూ.3 నుంచి రూ.4కోట్లు పలుకుతుండటంతో దానిపై కూటమ్మికి చెందిన ఓ నాయకుడి కన్నుపడింది. దీంతో భూ యజమాని ఎగ్గటి ఈశ్వరప్ప 2009లో మృతి చెందినట్లు నకిలీ డెత్ సర్టిఫికెట్ పుట్టించారు.నంద్యాల పట్టణం లోని ఉప్పరిపేటలో నివాసం ఉంటున్న లేట్ ఎగ్గటి ఈశ్వరప్ప, కేరఫ్ ఆముదాల సుబ్బరాయుడు కుమా రుడు ఆముదాల భాస్కర్ ఆ పొలంపై సర్వాధికారాలు తనవి అన్నట్లుగా డాక్యుమెంట్లు తయారు చేసుకొని గోనెగండ్ల మండలం పెద్ద మర్రివీడు గ్రామానికి చెందిన చాకలి కర్రెన్న గారి కుమారుడు ఈరన్నకు 2024 డిసెంబరు 31వ తేదీన ఆగమేఘాల మీద ఆదోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించి,

ఆదోని, జనవరి 4 ప్రతి నిధి పల్లె వెలుగు

### సబ్ రిజిస్ట్రార్‌తోపాటు ఐదుగురిపై కేసు నమోదు

ఆదోని పట్టణంలోని ఎగ్గటి ఈశ్వరప్పకు చెందిన క్రమ సంఖ్య 321-ఏలో ఉన్న 6.51 ఎకరాలను నకిలీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేయించచయాకరి బాధితుడి ఫిర్యాదు మేరకు... సబ్ రిజిస్ట్రార్ హాజీ మియాతో పాటు సీనియర్ అసిస్టెంట్ ఈరన్న, జూనియర్ అసిస్టెంట్ రమేష్, డాక్యుమెంట్ రైటర్ మహబూబ్, పొలాన్ని అమ్మిన వ్యక్తి ఆముదాల భాస్కర్, కొన్నవ్యక్తి చాకలి ఈరన్నపై భారతీయ న్యాయ సంహిత కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ సోమన్న తెలిపారు.

-మిగతా 2లో



## విశాఖలో నేవీ డే వేడుకలు

### కుటుంబ సమేతంగా హాజరైన సీఎం

విశాఖపట్నం చీఫ్ బ్యూరో జనవరి 4 పల్లె వెలుగు

**భారత నేవీ విన్యాసాలకు వేదికగా విశాఖ ఆర్కే బీచ్ ముఖ్య అతిథిగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేవీ విన్యాసాలను ఆసక్తిగా తిలకించిన చంద్రబాబు, భువనేశ్వరి, దేవాన్ష్**

విశాఖ తీరం భారత నేవీ విన్యాసాలకు వేదికగా నిలిచింది. ఇక్కడి ఆర్కే బీచ్ లో ఏర్పాటు చేసిన నేవీ డెమో కార్యక్రమానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి, మనవడు దేవాన్ష్ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. నేవీ విన్యాసాల నేపథ్యంలో ఆర్కే బీచ్ పరిసరాల్లో ప్రైవేటు డ్రోన్లపై నిషేధం విధించారు. ఈ విన్యాసాల్లో వివిధ రకాల యుద్ధ నౌకలు, అత్యాధునిక వ్యవస్థలతో కూడిన లాంగ్ రేంజి యాంటీ సబ్ మెరైన్ వార్ ఫేర్ ఎయిర్ క్రాఫ్ట్ పీ8ఐ, నేవీ డోర్నియర్ విమానాలు, హాక్ జెట్ విమానాలు, సీకింగ్ హెలికాప్టర్లు, ఏఎల్ హెచ్ హెలికాప్టర్లు పాల్గొన్నాయి.

-మిగతా 2లో

## అలా ఉంటే రైతు భరోసా ఇవ్వబోం

రాళ్లు, రప్పలు, గుట్టలు, రోడ్లు, పరిశ్రమలకు ఇచ్చిన భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు కలిగిన భూములకు రైతు భరోసా ఇవ్వబోమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

2లో




కేబినెట్ భేటీ తర్వాత రేవంత్ రెడ్డి కీలక ప్రకటన
మూడు గంటల పాటు తెలంగాణ
కేబినెట్ సమావేశం
వ్యవసాయ యోగ్యత కలిగిన భూములకు
రైతు భరోసా ఇస్తామని వెల్లడి
వ్యవసాయ యోగ్యత లేని భూములకు
ఇవ్వబోమని స్పష్టీకరణ
భూమి లేని రైతు కుటుంబాలకు ఇందిరమ్మ
ఆత్మీయ భరోసా ఇస్తామన్న సీఎం



## కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో

### సమావేశమైన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**వాల్మీకులను షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ)గా గుర్తించండని కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కోరిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

నంద్యాల ప్రతినిధి. జనవరి 04. పల్లె వెలుగు

వాల్మీకులు తీవ్రమైన కష్టాలు, సామాజిక-ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నారని, వారి సంక్షేమం, అభివృద్ధి దృష్ట్యా వారిని ఎస్టీ కేటగిరీ కింద చేర్చడం ఎంతో అవసరమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, టీడీపీ లోక్ సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్

2లో

## ఇచ్చిన మాట వెంటనే

# నిలబెట్టుకున్న నారా లోకేశ్.

పాయకాపురం ప్రభుత్వ కాలేజీలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం
తమ భద్రతకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్న రమ్య అనే విద్యార్థిని
వెంటనే స్పందించిన లోకేశ్
కొన్ని గంటల్లోనే సీసీ కెమెరాలు అమర్చిన వైనం
నిరంతరం పర్యవేక్షిస్తుండాలని బెజవాడ సీపీకి లోకేశ్ ఆదేశాలు

2లో







## ఆ ముగ్గురే నాకు స్ఫూర్తి

**జూనియర్ కాలేజీల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం విజయవాడ పాయకాపురం కాలేజీలో విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి విద్యార్థుల ప్రశ్నలకు ఆసక్తికర జవాబులు ఇచ్చిన విద్యాశాఖ మంత్రి**

విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ విద్యార్థులతో ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు

-మిగతా 2లో

## పవన్ ఆదేశాలు..

### సముద్ర తీరంలో రెండు బోట్లు సీజ్



కాకినాడ జిల్లా వాకపూడి వద్ద సముద్రంలో అక్రమంగా తాబేళ్ల వేట యథేచ్ఛగా కొనసాగుతోంది. దీంతో తాబేళ్ల సంరక్షణపై డిప్యూటీ పవన్ కల్యాణ్ దృష్టి సారించారు. వెంటనే చర్యలుచేపట్టాలనిఅధికారులనుఆదేశించారు.దీంతో సముద్రంలో 5నెలల పాటు చేపలవేటపై నిషేధం విధించారు. తీరప్రాంతం 5 కిలోమీటర్ల మేర పెట్రోలింగ్ నిర్వహించారు. చేపల వేటకు వెళ్తున్న రెండు బోట్లను సీజ్ చేశారు..

## కొత్త సంవత్సరంలో

### బాక్సాఫీస్ బద్దలైపోవాలి



పల్లె వెలుగు

ఆదివారం 05-01-2025

# అలా ఉంటే రైతు భరోసా ఇవ్వబోం

ఈరోజు సచివాలయంలో సీఎం అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ సమావేశం జరిగింది. సచివాలయంలో మూడు గంటల పాటు ఈ కేబినెట్ సమావేశం జరిగింది. అనంతరం నిర్వహించిన పత్రికా సమావేశంలో రైతు భరోసాపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు.

స్పష్టంగా చెబుతున్నామని, వ్యవసాయ యోగ్యత లేని భూములకు మాత్రం రైతు భరోసా వర్తించదన్నారు. వ్యవసాయ భూములకు మాత్రం ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా ఇవ్వనున్నట్లు చెప్పారు.

**భూమి లేకుంటే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా**

రైతు భరోసా కింద సంవత్సరానికి ఎకరాకు రూ.12 వేలు ఇస్తామన్నారు. వ్యవసాయ యోగ్యం కలిగిన భూములన్నింటికి రైతు భరోసా కింద నిధులు ఇస్తామని స్పష్టం చేశారు. భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేల సాయం అందిస్తామన్నారు. భూమిలేని రైతు కుటుంబాలకు 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' కింద రూ.12 వేలు ఇవ్వాలని కేబినెట్ నిర?యించిందన్నారు. గతంలో పరిశ్రమలకు భూములు ఇచ్చి ధరణి లోపాల కారణంగా రైతుబంధు తీసుకున్న సందరాలేు ఉన్నాయని... కానీ వారే ముందుకు వచ్చి వివరాలు చెప్పాలన్నారు.

కొన్నేళ్లుగా రేషన్ కార్డు సమస్యగా మారిందన్నారు. రేషన్ కార్డులు లేని వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని కేబినెట్ నిర?యించినట్లు చెప్పారు. ఈ కేబినెట్ సమావేశం ప్రధానంగా మూడు అంశాలపై చర్చించిందని... వాటికి సానుకూలంగా నిర?యం తీసుకుందన్నారు. ఈ మూడు అంశాలను ప్రజలకు చేరవేయాలన్నారు. జనవరి 26 నుంచి అన్ని పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

**కొత్త సంవత్సరంలో ఇదే మొదటి మీడియా సమావేశం**

2025 కొత్త సంవత్సరంలో ఇదే మొదటి పత్రికా సమావేశమని రేవంత్ రెడ్డి తన మీడియా సమావేశం ఆరంభంలో అన్నారు. అందరికీ కొత్త సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. రైతులకు కొత్త ఏడాదిలో మంచి జరగాలని కోరుకుంటున్నామని, వారిని ఆదుకోవాలని నిర?యించామన్నారు. వ్యవసాయం దండగ కాదని... పండుగ చేయాలని తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

## కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో సమావేశమైన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా కు విన్నవించారు.ఢిల్లీ లో శనివారం కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ను ఆయన ఇంట్లో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాద పూర్వకంగా కలిసి వాల్మీకుల ను ఎస్ టీ లు గా గుర్తించాలని వినతి పత్రం అందించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో 2017లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని సిఫార్సు చేసింది. ఈ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారని, అయితే, 2018లో, రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (%=+×%) మరియు %ూజ/ూ% కమిషన్‌లు ఎనిమిది ప్రశ్నలను లేవనెత్తారాని, వివరణ కోసం ప్రతిపాదనను తిరిగి ఇచ్చారాని . రాష్ట్ర ప్రభుత్వం అదే సంవత్సరంలో ప్రతిపాదనను సక్రమంగా సవరించి తిరిగి సమర్పించిందని ఎంపీ శబరి వివరించారు.దురద ృష్టవశాత్తు, 2019లో, ప్రభుత్వంలో మార్పు కారణంగా, ఈ అంశం అపరిష్క ృతంగా ఉండిపోయిందని, అవసరమైన ఊపందుకుందని ఇటీవల, 2023లో, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రాయలసీమ ప్రాంతంలో వాల్మీకుల పునరుద్ధరణ లక్ష్యంగా తీర్మానం చేసిందని. అయితే, ఇది కూడా తదుపరి సవరణల కోసం సిఫార్సులతో తిరిగి ఇవ్వబడిందన్నారు .ఈ సమస్య పరిష్కారంలో జాప్యం వాల్మీకి సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిందని . సవరించిన ప్రతిపాదన తక్షణమే అవసరమైన వివరణలతో సమర్పించబడిందని, వీలైనంత త్వరగా ఆమోదం కోసం పార్లమెంట్‌లో సమర్పించబడుతుందని నిర్ధారించుకోవడం అత్యవసరమని, సమ్మిళిత పాలనను నిర్ధారించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మీ నాయకత్వం యొక్క దార్శనికతతో మేము ప్రేరణ పొందామని . అభివ ృద్ధి. మీరు దయతో ఈ విషయంలో జోక్యం చేసుకుని, ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాల మధ్య అవసరమైన సమన్వయాన్ని సులభతరం చేయాలని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నానని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను ఎంపీ శబరి కోరారు.ఈ చర్య వాల్మీకి సమాజాన్ని ఉద్ధరించడమే కాకుండా మన రాజ్యాంగం ద్వారా రూపొందించబడిన ప్రజాస్వామ్య సమ్మిళిత పాలనపై వారి విశ్వాసాన్ని బలపరుస్తుందన్నారు.ఈ విషయంలో మీరు జోక్యం చేసుకొని తక్షణ చర్య కోసం ఎదురు చూస్తున్నామని ఆమె అన్నారు

## ఆ ముగ్గురే నాకు స్ఫూర్తి .

అడిగిన ప్రశ్నలకు లోకేశ్ ఆసక్తికరమైన సమాధానాలిచ్చారు ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ విద్యార్థి జక్రిరెడ్డి మాట్లాడుతూ... ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలు, దేశాలకు వెళ్లకుండా విద్యార్థుల బ్రెయిన్ డ్రెయిన్ కాకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు. మంత్రి లోకేశ్ ఈ ప్రశ్నకు సమాధానమిచ్చారు. "62 సంవత్సరాలు కలసికట్టుగా హైదరాబాద్ ను అభివ ృద్ధి చేసుకున్నాం. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ తెచ్చేందుకు చంద్రబాబు ఎంతో క ృషిచేశారు. 2014లో కట్టుబట్టలతో బయటకు వచ్చాం. ఒకే రాజధాని, అభివ ృద్ధి వికేంద్రీకరణతో ముందుకు వెళ్లాం. ఒక్క కియా వల్ల అనంతపురం జిల్లా తలసరి ఆదాయంలో 3వ స్థానానికి చేరింది. చిత్తూరులో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు తెచ్చాం, ప్రకాశంలో బయో ఫ్యూయల్ రంగంలో పెట్టుబడులకు రిలయన్స్ ముందుకు వచ్చింది. క ృషా?, గుంటూరు జిల్లాల్లో రాజధాని ప్రాంతం అభివ ృద్ధి చెందుతోంది. ఉభయ గోదావరి ఆక్వా, డిఫెన్స్, పెట్రో కెమికల్స్, ఉత్తరాంధ్రలో కెమికల్, ఫార్మా, ఐటీ అభివ ృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నాం" అని చెప్పారు. –

**షణ్ముక్, ఇంటర్ బైపిసి**

కళాశాలలో కాంపౌండ్ వాల్ లేకపోవడం వల్ల అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం. కాలేజి సంరక్షణ ఇబ్బందిగా ఉంది. మీరు మా బంగారు భవిష్యత్తును నిర్మిస్తారని నమ్ముతున్నాం. కళాశాల పక్కనే బాలికల వసతి గ ృహం ఉంది. వరదల సమయంలో క్రిమికీటకాల వల్ల అక్కడి విద్యార్థినులు అనారోగ్యం బారిన పడుతున్నారు. మరోవైపు బాయ్స్ హాస్టల్ కూడా ఉంది. ఆ బిల్డింగ్ కూడా శిథిలావస్థలో ఉంది. అక్కడి విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. మేము మీ స్థాయికి చేరుకునేలా సహకారం అందించండి.

లోకేశ్: మీరు నాకన్నా పెద్దస్థాయికి చేరాలన్నదే నా ఆకాంక్ష. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నేత ృత్వంలో భారత్ లో అదుతేమైన అవకాశాలు వస్తున్నాయి. పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి, షణ్ముక్ కోరిన విధంగా తప్పనిసరిగా కాంపౌండ్ వాల్, హాస్టళ్ల మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలో సోషల్ వెలౌ్ఫేర్ హాస్టళ్ల మరమ్మతులు, అభివ ృద్ధికి రూ.5 వేల కోట్లు అవసరం. ఆ నిధులు ఎలా సమీకరించాలో చర్చించి నిర?యం తీసుకుంటాం. కళాశాలలో వచ్చే విద్యాసంవత్సరం నాటికి అడిషనల్ క్లాస్ రూమ్స్, పెయింటింగ్స్, ప్లే గ్రౌండ్, ల్యాబ్స్, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.

**మయూరి, సెకండ్ ఇయర్, ఎంపీసీ**

సమాజంలో ప్రభుత్వ కాలేజి విద్యార్థులను చిన్నచూపు చూస్తారు, ప్రైవేటు కాలేజిల విద్యార్థులతో సమానంగా మమ్మల్ని చూడటానికి ఎటువంటి చర్యలు తీసుకుంటారు?

లోకేశ్: ప్రైవేటురంగంలో జూనియర్ కాలేజీల్లో పిల్లలను కేటగిరైజ్ చేసి సబ్జెక్టువారీగా ఎక్సపర్ట్ లతో శిక్షణ ఇస్తున్నారు. ప్రభుత్వ కాలేజిల్లో కూడా క్వశ్చన్ బ్యాంకు, మోడల్ పేపర్ల విధానాన్ని తెస్తున్నాం. విద్యార్థుల పనితీరును తెలుసుకునేలా తల్లిదండ్రుల వాట్సాప్ కు లింకు చేస్తాం. వివిధ సబ్జెక్టులో పెరాఽర్మేన్స్ సప్లిమెంటేషన్ కోసం ఐఐటీ మద్రాసుతో ఒప్పందం చేసుకున్నాం. పనిగంటలను గంటన్నర పెంచాం. కామన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కోసం ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే విద్యా సంవత్సరానికి ఇవన్నీ పూర్తిచేస్తాం.

**ఎం.రాజేష్, సీనియర్ ఎంపీసీ**

యువగళంలో 3 వేలకు పైగా కి.మీ.ల పాదయాత్ర చేశారు, మీ ఫిట్ నెస్ గురించి తెలుసుకోవాలనుకుంటున్నాం, మీ ఇన్ స్పిరేషన్ ఎవరు?

లోకేశ్: ఫిట్ నెస్ కన్నా సంకల్పం అవసరం. మార్పుకోసమే విద్యాశాఖను తీసుకున్నాను. రోడ్ లెస్ ట్రావెల్ చేసి కష్టతరమైన రహదారిని సులభతరం చేసుకోవాలి. జీవితంలో ఏదైనా సాధించాలనుకుంటే ఆ శక్తి మనకు వస్తుంది. నాకు ముగ్గురు వ్యక్తులు ఇన్ స్పిరేషన్... లిక్వానియో, సింగపూర్ ప్రధానిగా పనిచేశారు. మత్స్యకారులు ఉన్న చిన్న ప్రాంతాన్ని ఇప్పుడు అభివ ృద్ధి చెందిన దేశంగా తయారు చేశారు. మాజీ ప్రధాని వాజ్ పేయి గారు అందరి సమస్యల గురించి తెలుసుకుంటారు, మంచి ఐడియాలను ఇంప్లిమెంట్ చేస్తారు. చంద్రబాబుగారు క్రమశిక్షణకు మారుపేరు. 75 సంవత్సరాల వయసులో అందరికంటే స్పీడ్ గా పని చేస్తారు. వారి ముగ్గురినుంచే నేను స్ఫూర్తి పొందాను. మీరు కూడా ఉన్నతమైన వ్యక్తులను రాజకీయాలకు అతీతంగా ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లండి.

**షేక్ రేష్మా, సీనియర్ ఇంటర్ బైపీసీ**

మా కళాశాలలో 8 సెక్షన్లు ఉన్నాయి, 4 క్లాస్ రూమ్స్ మాత్రమే ఉన్నాయి, మరో 4 క్లాస్ రూమ్ లు మంజూరు చేయండి.

లోకేశ్: క్లాస్ రూమ్స్, పెయింటింగ్, ప్రహరీ గోడ, ల్యాబ్స్ ఏర్పాటుకు క ృషిచేస్తా. పాస్ పర్సంటేజి పెరిగితే మరిన్ని సౌకర్యాలు కల్పిస్తా. కష్టపడి చదివి మంచి పేరు తీసుకురండి.

**కె.నీలిమ, ఎంపీసీ, సెకండియర్**

కళాశాలకు పెయింటింగ్ వేయించండి. ల్యాబ్ లు ఏర్పాటుచేయండి.

లోకేశ్: కళాశాలకు పెయింటింగ్ చేయిస్తా. పెయింట్స్ తోపాటు మిగతా ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కల్పిస్తాం. పరీక్షలు పూర్తయ్యాక అడిషనల్ క్లాస్ రూమ్స్, ఇతర సౌకర్యాలు కల్పిస్తాం.

**రమ్య సీనియర్ ఇంటర్, బైపీసీ**

రాత్రిపూట ఇబ్బంది కలగకుండా కాలేజీ వెలుపల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయండి.

లోకేశ్: రేపటికల్లా కెమెరాలు పెట్టిస్తాం, పోలీసుశాఖకు అనుసంధానిస్తాం.

**వైష?వి, సీనియర్ ఇంటర్ సీఈసీ**

చాగంటి కోటేశ్వరరావు గారి ద్వారా నైతిక విలువల పెంపుదలకు ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారు?

లోకేశ్: నేను ఇటీవల ఆయనను కలిశాను. పిల్లలకు ప్రత్యేకంగా ఒక బుక్ తయారుచేసి ఇవ్వాలని నిర?యించాం. ఏప్రిల్ నుంచి పూర్తిస్థాయిలో క్లస్టర్ యూనిట్ గా నేరుగా పిల్లలతో సమావేశమై చైతన్య పర్చేందుకు ఆయన సంసిద్ధత వ్యక్తంచేశారు. సమాజంలో మార్పురావాలంటే ముందుగా మహిళలు మాట్లాడాలి. మహిళలను అవమానకరంగా మాట్లాడే కొన్ని పద్ధతుల్లో మార్పు రావాలి. మార్పు మా నుంచి, ఫిల్మ్ స్టార్స్ నుంచి, సమాజం నుంచి రావాలి.

**పి.కేశవసాయి, సెకండియర్ ఎంపీసీ**

యువతను డ్రగ్స్ నుంచి బయటకు తీసుకురావడానికి మార్గాలు చెప్పండి.

మంత్రి సత్యకుమార్: విద్యార్థులంతా దుర్వ్యసనానికి దూరంగా ఉండండి, ఎవరైనా డ్రగ్స్ బారిన పడితే టోల్ ఫ్రీ నెంబర్ కు చెప్పండి. డీ ఎడిక్షన్ సెంటర్లు పెడుతున్నాం. యువతను డ్రగ్స్ బారిన పడకుండా టాస్క్ ఫోర్స్ ఏర్పాటుచేశాం. మీరంతా దూరంగా ఉండటంతోపాటు మిత్రులు కూడా వాటి బారిన పడకుండా కాపాడుకోవాలి.

## బీజేపీ, కాంగ్రెస్‌లపై అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర విమర్శలు

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, మాజీ సీఎం కేజ్రీవాల్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. త్వరలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఇప్పటికే బీజేపీ 29 మందితో తొలి జాబితాను విడుదల చేసింది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో రెండు జాతీయ పార్టీలు కుమ్మక్కయ్యాయని ఆరోపించారు.

పంజాబ్‌లో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదంటూ పలువురు మహిళలు ఢిల్లీలోని కేజ్రీవాల్ నివాసం వద్ద నిరసనకు దిగారు. ఈ నిరసనపై కేజ్రీవాల్ స్పందించారు.

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కావాలని తమపై అసత్య ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఆ రెండు పార్టీలు ఢిల్లీలో కూటమిగా ఏర్పడి తమపై దాడి చేస్తున్నాయని ధ్వజమెత్తారు. తన ఇంటి ఎదుట ఆందోళనకు దిగిన మహిళలు ఆ రెండు పార్టీలకు చెందిన వారేనని ఆరోపించారు. ఆ మహిళలు పంజాబ్ నుంచి రాలేదన్నారు. పంజాబ్‌లో తమకే మద్దతు ఉందన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీపై పోటీ చేస్తున్నామని బీజేపీ, కాంగ్రెస్ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీని సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు.

## విశాఖలో నేవీ డే వేడుకలు కుటుంబ సమేతంగా హాజరైన సీఎం

హెలికాప్టర్లు రకరకాలు ఆక ృతుల్లో చేపట్టిన విన్యాసాలు అందరినీ అలరించాయి. చంద్రబాబు, భువనేశ్వరి, దేవాన్ష్ ఆ విన్యాసాలను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో నేవీ బ్యాండ్ బీటింగ్ రిట్రీట్ కూడా ప్రదర్శించింది. ఇక, చీకటి పడ్డాక సముద్ర తీరానికి దగ్గరగా వచ్చిన యుద్ధ నౌకలు విద్యుత్ దీప కాంతులతో జిగేల్మన్నాయి. ఆ నౌకలను లైటింగ్ తో ఆకర్షణీయంగా ముస్తాబు చేశారు.

## 20 కోట్ల భూమి హాంఫట్

అనంతరం ప్లాట్లు వేశారు. సమాచారం తెలుసుకున్న రైతు ఎగ్గటి ఈశ్వరప్ప సబ్ రిజిస్టర్ కార్యాలయంలో విచారించి, రిజిస్ట్రార్‌కు తన భూమి డాక్యుమెంట్లు చూపించారు. బతికున్న వ్యక్తి చనిపోయినట్లు డెత్ సర్టిఫికెట్ ఎలా పుట్టించారని ఈశ్వరప్ప కుమారులు మోహన్ కుమార్, సునీల్ కుమార్ నిలదీశారు. దీంతో రిజిస్ట్రార్ కార్యాలయంలో కొద్దిసేపు గందరగోళ వాతావరణం కనిపించింది. సబ్ రిజిస్ట్రార్, జూనియర్ అసిస్టెంట్ రమేష్ డాక్యుమెంటు సిద్ధం చేయాలని తనకు చెప్పడంతోనే చేశానని, తనకు తనకు సంబంధం లేదని డాక్యుమెంట్ రైటర్ మహబూబ్ వివరించారు. బతికున్న వ్యక్తి 2009లో మ ృతి చెందినట్లు నకలీ డెట్ సర్టిఫికెట్ పుట్టించి రిజిస్టర్ ఎలా చేశారని, అందులో ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్ కూడా కరెక్ట్‌గా లేదని సబ్ రిజిస్ట్రార్ హాజీమియాను బాధితులు నిలదీశారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ రికార్డులను పరిశీలించి, ఉన్నతాధికారులకు నివేదించి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. బాధితుడు ఈశ్వరప్ప కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సబ్ రిజిస్ట్రార్ హాజీ మియాను వివరణ కోరగా.. డాక్యుమెంట్లు అధికంగా వస్తున్నాయని, దీనిని సరిగా చూడలేదని, రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తామన్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి, నిందితులపై కేసు నమోదు చేసి, బాధితులకు న్యాయం చేస్తామన్నారు.

## ఇచ్చిన మాట వెంటనే నిలబెట్టుకున్న నారా లోకేశ్.

విజయవాడ పాయికాపురంలో ఈరోజు ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం సందరరేగా రమ్య అనే సీనియర్ ఇంటర్ బైపీసీ విద్యార్థిని చెప్పిన సమస్యపై మంత్రి నారా లోకేశ్ వెంటనే స్పందించారు. ఆయన స్పందన గంటల వ్యవధిలోనే కార్యరూపం దాల్చింది. కళాశాల వెలుపల రాత్రి వేళ ఇబ్బందులు లేకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని రమ్య మంత్రి లోకేశ్ ను కోరింది. విద్యార్థినుల భద్రత అంశాన్ని సీరియస్ గా తీసుకున్న లోకేశ్... పాయకాపురం జూనియర్ కళాశాల ఎదుట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉన్నాయేమో కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిందిగా లోకేశ్ విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబును ఆదేశించారు. చెప్పిన గంటల వ్యవధిలోనే సమస్య పరిష్కారం కావడంపై పాయకాపురం జూనియర్ కళాశాల విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డైనమిక్ మినిస్టర్ పనితీరు ఎలా ఉంటుందో చేతల్లో చూపించారని వారు కొనియాడారు.

## తాడిపత్రి జెసి ప్రభాకర్ రెడ్డి కి మద్దతుగా మహబూబ్ బాషా యువసేన



**తాడిపత్రి ప్రతినిధి :– డిసెంబర్ 5 (నంది పత్రిక)** గౌరవ తాడిపత్రి నాయకులు జెసి ప్రభాకర్ రెడ్డి పై బిజెపి నాయకులు మాధవి లత, యామిని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా! నోరు ఉంది కదా అని ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదని వెంటనే తమ మాటలను వెనక్కు తీసుకోవాలని మహిళలను ఏ విధంగా గౌరవించాలో జెసి ప్రభాకర్ రెడ్డి కి బాగా తెలుసని ఎవరో ఇద్దరూ మోడల్స్ చెప్తే వినే పరిస్థితిలో జెసి ప్రభాకర్ రెడ్డి లేరని దయచేసి ఒకసారి మాట్లాడే ముందు తమ అర్హత ఏంటో తెలుసుకోవాలని. బహిరంగ క్షమాపణలు చెప్పాలని' తాడిపత్రి నాయకులు జెసి ప్రభాకర్ రెడ్డి కి మద్దతుగా బిజెపి నాయకుల పై ఆంధ్ర రాష్ట్ర యువజన నాయకులు మహబూబ్ బాషా యువసేన ఆగ్రహం వ్యక్తం చేశారు..

## మాజీ భారత ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి. రమణ ...



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా తెలుగులో ప్రభుత్వ ఉత్తర్వులు (%+ూ%) విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాను... తెలుగు భాషలో ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేయడం ప్రజలందరికీ అర్థమయ్యేలా, అవగాహన కలిగేలా ఉంటుంది... ఇది పరిపాలనా ప్రక్రియలో పారదర్శకత పెంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది... ప్రజల భాషలో పరిపాలన జరగడం అనేది ప్రజాస్వామ్యంలో మరింత బలమైన చిహ్నం... ఈ దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న ముందడుగు అభినందనీయమైనది... భవిష్యత్తులో తెలుగులో కూడా అన్ని డిగ్రీలు, సాంకేతిక, వ ృత్తి విద్య కోర్స్ లు అందుబాటులోకి తేవడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని నేను ఆశిస్తున్నాను... "తమ మాత ృ భాషలో విద్యను అభ్యసించేందుకు అవకాశం కల్పించడం ద్వారా విద్యార్థులలో స ృజనాత్మకత, భావ వ్యక్తీకరణ మరింత పెరుగుతాయి. సమాజ అభివ ృద్ధి దిశగా ఇది ఒక గొప్ప మార్గదర్శకం అవుతుంది." తెలుగు భాషాభిమానులు, విద్యార్థులు మరియు విద్యా వేత్తలకు ఏపీ ప్రభుత్వ తాజా నిర?యం స్ఫూర్తి గా నిలుస్తుందని ఆశిస్తున్నాం

# విద్యార్థులు డిజిటల్ టూల్స్ నేర్చుకోవడం ఎంత ముఖ్యము



## -డాక్టర్ రామకృష్ణరెడ్డి

**నంద్యాల ప్రతినిధి. జనవరి 04.పల్లె వెలుగు**):రామక ృష? డిగ్రీ కాలేజ్ (ఆటోనమస్) నంద్యాల మరియు ఏపిఎస్ఎస్డిసి నంద్యాల వారు సంయుక్తంగా నిర్వహించిన ఎమ్మెస్ ఆఫీస్ సర్టిఫికేట్ ప్రోగ్రామ్ ముగింపు కార్యక్రమం కాలేజ్ లోని స్వామి వివేకానంద ఆడిటోరియంలో జరిగింది. విద్యార్థులను అవశ్యకమైన కంప్యూటర్ నైపుణ్యాలతో తయారు చేయడానికి రూపొందించిన ఈ ప్రోగ్రామ్ సక్సెస్‌ఫుల్‌గా పూర్తయింది, మరియు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, మరియు ప్రముఖ అతిథులు హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన రామక ృష? విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ రామక ృష? రెడ్డి విద్యార్థులు సర్టిఫికేట్ పూర్తి చేసినందుకు ప్రశంసిస్తూ, ఈ రోజుల్లో పోటీగా ఉన్న ఉద్యోగ మార్కెట్ లో డిజిటల్ టూల్స్ నేర్చుకోవడం ఎంత ముఖ్యమో తెలియజేశారు. ఎమ్మెస్ ఆఫీస్ నైపుణ్యాలు అనేక వ ృత్తి రంగాల్లో విజయం సాధించడానికి మూలాధారంగా ఉంటాయి, ఈ ప్రోగ్రామ్ విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ తో పాటు భవిష్యత్తులో వారి వ ృత్తులలో సాయపడేలా తయారుచేసింది," అన్నారు డాక్టర్ రామక ృష? రెడ్డి ఈ కార్యక్రమంలో, సర్టిఫికేట్లు పూర్తి చేసిన విద్యార్థులకు అందజేయబడ్డాయి, ఇది వారి కష్టపడి, పట్టుదలతో చేసిన పనికి గుర్తింపుగా నిలిచింది. కాలేజ్ ప్రిన్సిపల్ సుబ్బయ్య కూడా ప్రసంగిస్తూ, డిజిటల్ యుగంలో నిరంతరమైన నేర్చుకోడం మరియు నైపుణ్యాల అభివ ృద్ధి అవసరం అయిన దానిని హైలైట్ చేసారు. ఎమ్మెస్ ఆఫీస్ సర్టిఫికేట్ ప్రోగ్రామ్‌లో వర్డ్, ఎక్సెల్, పవర్పాయింట్ మరియు ఔట్లుక్ వంటి ప్రోగ్రామ్స్, విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవాన్ని అందించి, వివిధ పరిపాలనా మరియు మేనేజీరియల్ రోల్స్ కోసం సిద్ధం చేసింది. ఈ ప్రోగ్రామ్ 45 రోజుల్లో పూర్తయింది, ఇందులో 59 మంది



విద్యార్థులు పాల్గొని, అనుభవజ్ఞులైన శిక్షకుల నుండి లాభం పొందారు.ఎమ్మెస్ ఆఫీస్ సర్టిఫికేట్ ప్రోగ్రామ్ కోర్సు ముగింపు కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ హెడ్ డాక్టర్ కుమార్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ రేవతి , విద్యార్థుల సాధనలను ప్రస్తావిస్తూ ప్రసంగించారు. అలాగే,స్వాతి తమ సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం అందించినందుకు క ృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం క ృతజ్ఞతా ప్రసంగంతో ముగిసింది, దీనిని ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ సంపత్ కుమార్ ఇచ్చారు, ఈ ప్రోగ్రామ్ విజయవంతం కావడానికి అంగీకారం తెలిపిన అధ్యాపకులు, విద్యార్థులు మరియు యాజమాన్యానికి క ృతజ్ఞతలు తెలిపారు

# గ్రామీణ ప్రాంత ప్రజల వలసలను నివారించాలి: సిపిఎం



**కొత్తపల్లి: జనవరి 04పల్లె వెలుగు** మండలంలో ప్రతి సంవత్సరం జనవరి నెల వచ్చిందంటే వలసలు ప్రారంభమవుతున్న వలసలను నివారించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమవుతున్నారు స్థానికంగా ఉపాధి పనులు కల్పించివలసలను నివారించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి యేసు రత్నం మండల కార్యదర్శి ఎన్ స్వాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం నాడు కొత్తపల్లి మండల లో వారు మాట్లాడుతూ రాష్ట్ర గ్రామీణాభివ ృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఉపాధి కూలీలకు పనులను సిద్ధం చేయడానికి ఒకే రోజు గ్రామ సభలు జరిపి ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేశారని అందుకు రాష్ట్ర గ్రామీణ అభివ ృద్ధి శాఖ మంత్రి ప్రశంసలు అందుకున్నారు కానీ వాస్తవంగా వలసలను నివారించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది కొత్తపల్లి మండలంలో ఇప్పటికే గువ్వలకుంట్ల వీరాపురం గ్రామాల నుండి వందలాది కుటుంబాలు వలసలు వెళ్లాయి ఈ వారం పది రోజుల్లో శివపురం సింగరాజుపల్లి ముసలమడుగు ఎర్రమటం వెదురుపాడు కొక్కెరంచ తదితర గ్రామాల నుండి వలసలు వెళ్లడానికి సిద్ధమవుతున్నారు ఉపాధి కూలీలకు గ్రామసభల్లో సిద్ధం చేసిన పనులు ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు ఇప్పటికైనా గ్రామీణ అభివ ృద్ధి శాఖ గ్రామసభల్లో సిద్ధం చేసిన పనులకు ఆమోదం తెలిపి ప్రతి ఉపాధి కూలీకి పనులు కల్పించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు వేతనం 600 రూపాయలకు పెంచి 200 రోజులు పనులు కల్పించాలని పనుల వద్ద మెడికల్ తిట్లు టెంట్లు ఏర్పాటు చేసి మంచినీటి సౌకర్యం కల్పించాలని ఉపాధి కూలీలకు పనిముట్లను అందజేసి వలసలు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు



# బైటి పేటలో ఉన్న మహిళల మరుగుదొడ్డి జోలికి వస్తే ఊరుకోము -సిపిఐ

**నంద్యాల ప్రతినిధి. జనవరి 04 . పల్లె వెలుగు**): నంద్యాల బైటి పేటలో ఎస్సీ. ఎస్టి. బీసీ. మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడే మరుగుదొడ్డి జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అన్నారు.అనంతరం మరుగుదొడ్డి స్థలాన్ని పరిశీలించి మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం రాక మునుపు నుండి బైటి పేట అని ఆ ప్రాంతానికి నామకరణం చేసి కొన్ని ఎస్సీ కుటుంబాలను ఊరి బయట పడివేయడం జరిగింది .1976 న కొన్ని కుటుంబాలు పెరగడం వలన అప్పుడు ఒక సెంటు. ముక్కల్ సెంటు. లో అప్పటి ప్రభుత్వము పట్టాలు ఇవ్వడం జరిగింది.తరువాత 1996లో మరికొన్ని కుటుంబాలు పెరగడం వలన ఇండ్లు కట్టుకోవడానికి అప్పటి ప్రభుత్వం హౌసింగ్ లోన్లు ఇచ్చి ఉన్న దాంట్లోనే ఇల్లు నిర్మించుకునేందుకు పర్మిషన్ ఇచ్చి 13 వేల రూపాయలను హౌసింగ్ లోన్లు శాంక్షన్ చేయడం వలన అక్కడివారు ఇల్లు నిర్మించుకోవడం జరిగింది

కానీ వ్యక్తిగత మరుగు దొడ్లకు స్థలాలు లేక అప్పటినుండి ఉన్న ఆ మరుగు దొడ్డిని మున్సిపాలిటీ వారితో మరమ్మతులు సేపించు కుంటూ మాల. మాదిగ. ఎరుకలి. సాకలి. ఇలా కులాల వారీగా తారతమ్యం లేకుండా మహిళలు ఆ మరుగు దొడ్డిని వాడుకుం టున్నారు.మున్సిపల్ కమిషనర్ ఇది గమనించి ఎవరికి పడితే వారికి అక్కడ పరిమిషన్ ఇచ్చినాము మీరు పోయి ఆఫీసులు కట్టుకోండి అంటే కుదరదు.సోదర హమాలీలు గాని ఈ మరుగుదొడ్డి స్థలం జోలికి రాకుండా మున్సిపల్ కమిషనర్ గారిని అడిగి పట్టణములో విలువైన మున్సిపల్ స్థలాలు ఉన్నవి అవి ఇప్పించుకొని ఆఫీసు నిర్మించుకోండి అని అన్నారు.ఆ మరుగుదొడ్డి ప్రక్కన ఉన్న స్థలాన్ని కూడా మహిళల సౌకర్యం కొరకు ఉపయోగించి మరుగు దొడ్డిలో నీటి సౌకర్యం. విద్యుత్ సౌకర్యం. కల్పించి పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.ఎందుకంటే ఆ ప్రాంతంలో తాగుబోతులు మరియు అసాంఘిక కార్యకలాపాలు చేసేవారు అధికంగా ఉంటారు కనుక



అధికారులు గమనించి ఆ నాలుగు కులాల మహిళల ఆత్మగౌరాన్ని కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీగా అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను.అలా కాకుండా ఆ మరుగుదొడ్డి జోలికి వస్తే అక్కడి మహిళలు తిరగబడే అవకాశం ఉంది వారికి భారత కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బైటి పేట సిపిఐ శాఖ కార్యదర్శి సాల మద్దిలేటి సహాయ కార్యదర్శి మద్దయ్య నాయకులు సిద్దయ్య రమణ అబ్దుల్లా డానియల్ రవి కుమార్ యేసయ్య నాగరాజు మరి అన్న సుబ్బన్న. పాల్గొన్నారు.

# 5 వ రోజు మహిళా పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహధారుడ్య పరీక్షలు.

## కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 173 మంది మహిళా అభ్యర్దులు ఎంపిక.



**కర్నూలు పల్లె వెలుగు** పోలీసు నియామక పక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన మహిళా అభ్యర్థులకు కర్నూలు %ూూాూా% రెండవ బెటాలియన్ లో 5 వ రోజు దేహదారుడ్య పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.ఈ దేహాదారుడ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపియస్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ రోజు 739 మంది అభ్యర్దులను పిలిచారు. 327 మంది అభ్యర్దులు బయోమెట్రిక్ కు హజరయ్యారు. వీరికి సర్టిఫి కెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, బరువు వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహిం చారు. అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. 1600 మీటర్ల పరుగు పరీక్షలో 223 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. 100 మీటర్ల పరుగు పరీక్షలో 43 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. లాంగ్ జంప్ లో 172 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 5 వ రోజు 173 మంది మహిళా అభ్యర్దులు అర్హత సాధించారు. ఏదైనా సమస్యల పై , ఇతర కారణాలతో అప్పీలు చేసుకున్న అభ్యర్థులు జనవరి 28 వ తేదీన హాజరు కాగలరని జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపియస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు హోంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ క ృష?మోహన్, డిస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, డిపిఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



# రామలింగారెడ్డి కళాశాల నందు ప్రస్తుతం జరిగే నేరాలపై అవగాహన సదస్సు





## -ఇన్స్పెక్టర్ సూర్య మౌళి

**నంద్యాల ప్రతినిధి. జనవరి 04 . పల్లె వెలుగు**):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల టౌన్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి సూచనలతో నంద్యాల 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామలింగారెడ్డి ఉమెన్స్ కళాశాల నందు ఇన్స్పెక్టర్ సూర్య మౌళి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సంధరేగా కళాశాల విద్యార్థులతో సమావేశమై డ్రగ్స్, మహిళలపై జరిగే అఘాయిత్యాలు, బాలికల సంరక్షణ చట్టం (ఫోక్సో చట్టం), సైబర్ క్రైమ్, బాల్య వివాహాలు,రహదారి భద్రత నియమాలు మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి వివరించారు. బాలికలు మహిళలు ఏదైనా ఆపద సమయంలో డయల్ 100/112 కు ఫోన్ చేసి పోలీసులు వారి సహాయాన్ని తక్షణమే పొందాలని సూచించారు.మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి.. ఒక్కసారి అలవాటు పడితే అవి మీ జీవితాన్ని మరియు మీ చుట్టూ ఉన్న వారి జీవితాలను నాశనం చేస్తాయి. మీకు ఎవరికైనా మాదకద్రవ్యాల సంబంధిత కార్యకలాపాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి. మాదక ద్రవ్యాలు లేని సమాజ నిర్మాణంలో మీరు కూడా భాగస్వామ్యం కావాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే లింక్‌లపై క్లిక్ చేసేటప్పుడు లేదా డౌన్‌లోడ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. వ్యక్తిగత సమాచారాన్ని అనగా బ్యాంక్ డీటెయిల్స్ , పోయిన మొబైల్ ఫోటోలు,లేదా ఓటీపీలను ఎవరితోనూ పంచుకోకూడదు. సైబర్ క్రైమ్, ఫేక్ లోన్ యాప్స్ మోసాల గురించి వివరించి, వాటిని ఎలా ఎదుర్కోవాలో ముందస్తు జాగ్రత్తలను వివరించారు. ఎవరైనా సైబర్ క్రైమ్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 నెంబర్ కు ఫోన్ చెయ్యండి.లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే మరియు ఎవరైనా మైనర్ లు వాహనం నడిపితే వాహనాన్ని సీజ్ చేసి వారి తల్లిదండ్రుల పై కేసు నమోదు చేయాల్సి ఉంటుంది. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి మరియు ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, రహదారిపై మీ కళ్ళ ముందు ఏదైనా అనుకోని సంఘటన జరిగితే వెంటనే డయల్ 100/112 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ప్రతి ఒక్కరూ బాధ్యత గల పౌరులుగా రహదారి భద్రత నియమాలను పాటించి మెరుగైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.క్రమశిక్షణతో బాధ్యతగా చదువుకొని మీ యొక్క తల్లిదండ్రులకు సమాజానికి ఉపయోగపడాలని సూచించారు. విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణ కలిగి, చదువు కున్నటువంటి వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ సూర్య మౌళి తో పాటు కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శివారు ప్రాంతాల అభివృద్ధికి చర్యలు

## నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు

**కర్నూలు పల్లె వెలుగు** .....నగర పరిధిలో ఉన్న శివారు ప్రాంతాల అభివ ృద్ధికి చర్యలు తీసుకుంటామని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. శనివారం పెద్దపాడు, ఎ.నాగులపురం, వై.జంక్షన్, బి.క్యాంపు, సి.క్యాంపు ప్రాంతాల్లో కమిషనర్ విస ృతంగా పర్యటించారు. పలు సమస్యలను పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎ.నాగులపురం, వై.జంక్షన్ సమీపంలోని శ్రీ వాసవి నగర్ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి, సి.క్యాంపు కూడలిలో ఉన్న నగరపాలక వ్యాపార సముదాయంలో మరమ్మత్తు పనులను చేపట్టాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. పెద్దపాడులో పారిశుద్ధ్య పనులను మరింత మెరుగుపరచాలని, బి.క్యాంపులో నూతనంగా నిర్మించిన రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ప్రజలకు స్పష్టంగా కనపడేలా సింబల్ బోర్డులు ఏర్పాటు చేయాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆరోగ్యధికారి డా కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఈ శేషసాయి, డిఈఈలు క్రిష?లత, మనోహర్ రెడ్డి, ఏఈ భాను ప్రతాప్, బిల్డింగ్ ఇంస్పెక్టర్ అంజాద్ బాష, శానిటేషన్ ఇంస్పెక్టర్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.



### స్కీం కార్మికుల వేతనాల పెంపుకై జనవరి 7న

# జాతీయ నిరసన పిలుపును జయప్రదం చేయండి..

### ఏఐటీయూసీ

కర్నూలు పల్లె వెలుగు ... దేశంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే విషయంలో అతి కీలకంగా పనిచేస్తున్న స్కీం కార్మికులు అంగన్వాడీ ఆశ మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల వేతనాల పెంపుదాలకై కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిర?యం తీసుకోవాలని వారిని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ జాతీయ సమితి పిలుపులో భాగంగా జనవరి ఏడవ తేదీన జరిగే దేశవ్యాప్త నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీ స్కీమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జె. లలితమ్మ, ఎం. రమేష్ బాబు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. మునెప్ప, ఆశ యూనియన్ జిల్లా నాయకులు రమిజాబీ లు పిలుపు నిచ్చారు..శనివారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో స్కీం కార్మికుల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్న అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల సమస్యల పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు.. 40 సంవత్సరాలుగా పనిచేస్తున్న వీరిని కార్మికులుగా గుర్తించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు.. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కనీస వేతనం స్కీం కార్మికులకు 26వేల రూపాయలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.. కేంద్ర ప్రభుత్వం లో లక్షలాదిమంది స్కీం కార్మికులు ఈ పథకంలో పనిచేస్తున్నారని వారికి నెలకు పదివేల వేతనం కూడా అందే పరిస్థితి లేదన్నారు.. స్కీం కార్మికుల పట్ల లబ్ధి పొందుతున్న ప్రభుత్వాలు రాజకీయ అవసరాలకు ఉపయోగిస్తున్నారని వారు విమర్శించారు.. తక్షణమే వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ అయిన తర్వాత పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని గ్రాడ్యుటి పిఎఫ్ ఈఎస్ఐ హెల్త్ కార్డు తదితర సౌకర్యాలు కల్పించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. మహిళా కార్మికులు పనిచేసే చోట పని భద్రత లేదని అనేక అవమానాలకు గురవుతున్నారని పని ఒత్తిడితో అనేకమంది ఆత్మహత్యలు చేసుకునిపరిస్థితిఏర్పడిందన్నారు..గ్రామీణ స్థాయిలో పనిచేస్తున్న వీరి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి అవలంబించడం సిగ్గుచేటు అయిన విషయమని వారు విమర్శించారు.. తక్షణమే వీరి సమస్యల పరిష్కారానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.. కనీస వేతనం అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం కేంద్ర స్కీం వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జనవరి 7న జరిగే దేశ వ్యాప్త నిరసన కార్యక్రమంలో అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన పథకం లో పనిచేస్తున్న కార్మికులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర కార్యదర్శి చంద్రశేఖర్, అధ్యక్షులు వెంకటేష్, డిప్యూటీ కార్యదర్శి అంజి తదితరులు పాల్గొన్నారు.




## అధిక పంటల దిగుబడి పెంచేందుకు సేంద్రియ ఎరువులు వాడండి



### సేంద్రియ ఎరువుల వాడటం వలన రైతులకు ఉపయోగాలు

### షణ్ముఖ అగ్రిటెక్ సేంద్రియ ఎరువుల పై రైతులకు అవగాహన

సిరివెళ్లన్యూస్: పల్లె వెలుగు అధిక పంటల దిగుబడి పెంచేందుకు సేంద్రియ ఎరువులను వాడాలని షణ్ముఖ అగ్రిటెక్ సంస్థ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఇంచార్జి పెద్ద వీరన్న, ఎఫ్ ఏ మద్దిలేటిరెడ్డి, సేల్స్ ఆఫీసర్ గురు మహేశ్వర్ రెడ్డిలుఅన్నారు.రైతులు సేంద్రియ ఎరువులు వాడటం వల్ల భూమి సారవంతంగా తయారవ్వటమే కాక పంటలఅధిక దిగుబడి పేరిగి రైతన్నలు అధిక లాభాలు పొందవచ్చు అన్నారు. ఈ సందఠరేగా శనివారం కడప జిల్లా, మైలవరం మండలం సి కొత్తపల్లి గ్రామంలో రైతు సోదరులకు షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ ఆధ్వర్యంలోసేంద్రియ ఎరువులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ సంస్థ రైతుసోదరులకు గత14సంవత్స రాలుగానాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ అధిక దిగుబడులు సాదించేలా కృషి చేస్తున్నారని తెలిపారు. మా యొక్క ఉత్పత్తులైన వామ్ గోల్డ్, కింగ్ జైమ్, వసుధ గ్రాను లెస్,టెర్మినేటర్ 11, తేజస్ ప్లస్,తేజల్ ,మోక్ష ,గార్డియను, సూష్మ పోషకాలైన భాగ్య ,భాగ్యమ్యాక్స్, సేంద్రీయ ఎరువులైన కీ అంతగాకుండా జీవ సస్యరక్షకాలైన అలాగే ఏకలవ్య వాడి అధిక దిగుబడులు సాధించవచ్చునని రైతులకు తెలియచేసారు. రైతన్నలు రసాయనిక ఎరువులు వాడటం పూర్తిగా తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలన్నారు. రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూమిలో సారం తగ్గడంతో పాటు రైతులు ఎక్కువ పెట్టుబడి పెట్టాల్సి వస్తుందన్నారు. ఈ విషయం భూసార పరీక్షల్లో వెల్లడైందన్నారు కావున సేంద్రియ ఎరువులు వాడటం వల్ల రైతులకు తక్కువ పెట్టుబడి తో భూమిసారవంతంగాతయారవ్వడమే కాక పంట దిగుబడి అధికంగా వచ్చి రైతులు అధిక లాభాలు పొందుతారన్నారు. అనంతరం వ్యవసాయ పంట పొలాల్లో పర్యటించి రైతులకు మిర్చి వరి, కురగాయల పంటల పై వచ్చే చీడపీడల గురించివివరించడం జరిగిందన్నారు. కంపెనీ ఉత్పత్తులను గురించిరైతులకు తెలియజేసారు. ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రోత్సాహకాలను అందిపుచ్చుకుని ఎదగాలి







### ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథక ప్రారంభోత్సవంలో నగరపాలక కమిషనర్

కర్నూలు పల్లె వెలుగు .....రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రత్యేక ద ృష్టి సారించిందని, అందులో భాగంగానే ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని పునః ప్రారంభించినట్లు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. శనివారం పాతబస్తీలోని ప్రభుత్వ మైనారిటీ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథక ప్రారంభోత్సవ కార్యక్రమానికి కమిషనర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే కాకుండా కళాశాలల్లో సైతం మధ్యాహ్న భోజన పథకం ప్రవేశ పెట్టడం, విద్యార్థులకు ఎంతగానో ఉపయోగకరమన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. తద్వారా పేదల ఆర్థిక జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలకు ధీటుగా, రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను రూపుమాపేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలు, సదుపాయాలను అందిపుచ్చుకుని విద్యార్థులు ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని కమిషనర్ ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కమిషనర్ భోజనం చేశారు.

### డొక్కా సీతమ్మ గారి మద్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన టీడీపీ నాయకులు.

కర్నూలు పల్లె వెలుగు ........రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మరియు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈ రోజు మధ్యాహ్న భోజన పథకాన్ని అన్ని జిల్లాలోని కళాశాలలో ప్రారంబించడం జరిగిందని, ఇందులో భాగంగా కర్నూలు నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని కుడా చైర్మన్, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, యం.యల్.సి బీ.టి.నాయుడు మరియు విద్యా సంస్థల అధినేత డాక్టర్ కె. విసుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ సంధర్బంగా విద్యార్థులతో కలిసి వారు భోజనం చేయడం జరిగింది.

అనంతరం వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గతంలో ఎంతో మంది ఆకలి తీర్చి చరిత్రలో నిలిచిపోయినటువంటి డొక్కా సీతమ్మ పేరున ఈ భోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు అమలు లోకి తీసుకొని వచ్చిందని, దీనితో ఎంతోమంది గ్రామీణ ప్రాంతాల నుంచి కళాశాలకు వచ్చే విద్యార్థులు తమ ఆకలిని తీర్చుకొనే సదావకాశాన్ని ప్రభుత్వం కళాశాలలోనే కల్పించడం శుభ పరిణామమని ప్రతి ఒక విద్యార్థి కూడా ఉన్నత స్థాయికి చేరుకోవడానికి విద్యనభ్యసించి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు.



### మంత్రి ఫరూక్ ను ఘనంగా సన్మానించిన ప్రైవేటు కాలేజెస్ స్కూల్స్ ప్రతినిధులు



నంద్యాల ప్రతినిధి. జనవరి 04 . పల్లె వెలుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు కలిసి ఘనంగా సన్మానించిన ప్రగతి స్కూల్ అధినేత జనార్ధన్ రెడ్డి , నలంద జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ మహేశ్వర్ రెడ్డి , ఏబీఎల్ రెడ్డి , విజ్ఞాన్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ ఎం మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పుట్టినరోజు

### నంద్యాల ఊరంతా పండుగ సంబరం

### ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి జన్మదిన సందర్బంగా టీ బి రోగులకు పౌష్టికఆహార కిట్లు పంపిణి



నంద్యాల బ్యూరో. జనవరి 04 . పల్లె వెలుగు :నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, టీడీపీ లోక్ సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ డాక్టర్ బైరెడ్డి శబరి జన్మదిన సందర్భంగా నంద్యాల పట్టణం బొమ్మలసత్రం లోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఇంట్లో శనివారం ఘనంగా జన్మదిన వేడుకలను అభిమానులు కేక్ కట్ చేసి, పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో పెద్ద పెద్ద బ్యానర్లు, కటౌట్లు, వాల్ పోస్టర్లు వేసి జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి ఇంటి ఆవరణలో టీ బి రోగులకు నంద్యాల జిల్లా వైద్యాధికారి డాక్టర్. వెంకటరమణ, జిల్లా టీ బి, కుష‘ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ శారదాబాయ్, డి పి ఎం ఓ డాక్టర్ అంకిరెడ్డి, టీ బి వ్యాధి జిల్లా ఆఫీసర్ డాక్టర్ వినయ్ లు కందిపప్పు, వేరుశెనగ పప్పు, బెల్లం, రాగిపిండి, ఫ్రీడమ్ ఆయిల్ తదితర పౌష్టిక ఆహార కిట్లు టీ బి రోగులకు అందించారు. అనంతరం రోగులకు, నిరుపేదలకు బి ఎస్ ఎన్ ఎల్ ( టెలికామ్ సంస్థ ) సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయకుమార్, శ్రీనివాసులు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఆఫీస్ ఇంచార్జి, టీడీపీ నాయకులు నరహరి విశ్వనాథ్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా గౌరవాధ్యక్షులు శశి శేఖర్ శర్మ, బైరెడ్డి శంకరమ్మ, కోడూరు సంజీవరెడ్డి, అజయ్, సూరి, క ృష్టారావు, భగీరథరెడ్డి, పోలిరెడ్డి, పుల్లయ్య, డి.నాగేశ్వరరెడ్డి, గోపాల్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయకుమార్, పి శ్రీనివాసులు, శ్రీ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.తలసేమియా చిన్నారులకు, గఠిణీ మహిళలకు రక్తదానం “ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అభిమానులు దినేష్ రెడ్డి, మనోజ్ రాయల్ ల ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా ప్రభుత్వం ఆసుపత్రి ఆవరణలోని బ్లెడ్ బ్యాంకు వద్ద తలసేమియా చిన్నారులకు, గఠిణీ మహిళలకు రక్తదానం, స్నేహ వ ృద్ధాశ్రమంలో వ ృద్ధులకు అన్నదానం, అయ్యప్ప దీక్ష స్వాములకు బిక్ష ఏర్పాటు చేసి, సంఘమిత్ర బాలుర ఆవాస కేంద్రంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, దుప్పట్లు దినేష్ రెడ్డి, మనోజ్ లు పంపిణి చేశారు.అలాగే టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, అజయ్ ల ఆధ్వర్యంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి జన్మదిన కేక్ కట్ చేసి రోగులకు పండ్లు, బ్రెడ్లు అందించి, రోగులకు, వారి బంధువులకు అన్నదానం చేశారు.అదేవిధంగా పాణ్యం మండలం మద్దూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం టీడీపీ నాయకులు గణపం పుల్లారెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పుట్టినరోజు ను పురస్కరించుకొని కేక్ కట్ చేసి, విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్సిల్లు అందించి, మిఠాయిలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటి చైర్మన్ చాట్ల విజయ, చాట్ల జయగోపాల్, జయ నితున్ రెడ్డి, బి ఎస్ ఎన్ ఎల్ సభ్యులు శ్రీనివాస్ యాదవ్, కొనిదేడు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభం



**రాష్ట్ర వ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,149 మంది విద్యార్థులకు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' అమలు**

**విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం అమలుకు ఈ ఏడాది రూ.28 కోట్లు, వచ్చే విద్యాసంవత్సరంలో రూ.86 కోట్లు ఖర్చు చేయనున్న ప్రభుత్వం**

**దేశం, రాష్ట్రం గర్వించే విధంగా విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచాలి**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్**

కర్నూలు, పల్లె వెలుగు ....రాష్ట్ర వ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,149 మంది విద్యార్థులకు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' అమలు చేస్తూ ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారం అందచేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పేర్కొన్నారు...శనివారం స్థానిక బి.క్యాంపు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇంటర్మీడియట్ విద్యార్థులకు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' కార్యక్రమాన్ని ప్రారంభించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియేట్ విద్యార్థులకు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' కార్యక్రమంలో తాను భాగస్వామి అవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 10 వ తరగతి వరకు అమలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈ పథకం అమలు అవుతోందన్నారు.. ఈ ఆర్థిక సంవత్సరంలో 28 కోట్ల రూపాయలను, వచ్చే ఆర్థిక విద్యా సంవత్సరం నుండి 86 కోట్ల రూపాయలను ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం ఖర్చు చేయనుందన్నారు..ప్రభుత్వ కళాశాలల్లో చదువుకునే 1,63,750 మంది విద్యార్థినీ, విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని సీఎస్ తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా మేధో శక్తి, శారీరక బలంతో పాటు మానసిక వికాసం కలిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు.. కర్నూలు జిల్లాలో ఉన్న 23 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 8678 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందుతున్నారన్నారు..

రాష్ట్రంలో 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు గాను 398 జూనియర్ కళాశాలలు మధ్యాహ్న భోజనం అమలవుతున్న ప్రభుత్వ పాఠశాలలతో అనుసంధానమై ఉన్నందున ఎలాంటి ఇబ్బంది లేకుండా అక్కడే నాణ్యత కలిగిన భోజనాన్ని తయారు చేసి సరైన సమయానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పంపిస్తారన్నారు..మిగిలిన 77 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.. మధ్యాహ్న భోజనం మెనూ కూడా ప్రతిరోజు ఒకటే రకమైన మెనూ కాకుండా, రోజు కొక విధంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు..సోమవారం నాడు కూరగాయల పలావ్, కోడిగుడ్డుకూర, వేరుశనగ బెల్లం చిక్కి, మంగళవారం నాడు పులిహోర, దొండకాయ పచ్చడి, ఉడికించిన కోడిగుడ్డు, రాగిజావ, బుధవారం నాడు కూరగాయల అన్నం, ఆలూకుర్మా, ఉడికించిన కోడిగుడ్డు, వేరుశనగ బెల్లం చిక్కి , గురువారం నాడు సాంబార్ బాత్/లెమన్ రైస్, టమోట పచ్చడి, ఉడికించన కోడిగుడ్డు, శుక్రవారం నాడు అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన కోడిగుడ్డు, వేరుశనగ బెల్లం చిక్కి, శనివారం నాడు ఆకుకూర అన్నం, పప్పుచారు, రాగిజావ, స్వీట్ పొంగల్ ఈ విధంగా ప్రోటీన్, ఫైబర్,కార్బోహైడ్రేట్ లతో సమతుల ఆహారం ఉండే విధంగా మెనూ ఉందని సీఎస్ వివరించారు.. రాష్ట్రం, దేశం గర్వించదగ్గ మంచి పౌరులుగా, మంచి మేధావులుగా, అన్ని రంగాల్లో కూడా విశేష ప్రతిభను చూపించి ఈ కళాశాలకు మంచి పేరు తీసుకొని రావాలని సీ ఎస్ విద్యార్థులను ఆశీర్వదించారు.. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కర్నూలు జిల్లాకు విచ్చేసి ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులకు అమలు చేస్తున్న "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం" లో పాల్గొనడం చాలా గర్వకారణమన్నారు. కార్యక్రమానికి రావాలని ఆహ్వానించగానే సీఎస్.గారు పిల్లలందరినీ కలవాలనే ఉద్దేశంతో కళాశాలకు రావడం జరిగిందన్నారు. జిల్లాలోనే అత్యధిక విద్యార్థిని, విద్యార్థులు ఈ కళాశాలలో ఉన్నారని కలెక్టర్ సీ ఎస్ కు తెలిపారు.. మధ్యాహ్న భోజన పథకం ఇప్పటి వరకు పాఠశాలలలో మాత్రమే ఉండేదన్నారు.. కానీ ఈ రోజు నుండి రాష్ట్రంలోని అన్ని జూనియర్ కళాశాలలలో ఈ పథకం అమలు అయ్యేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కలెక్టర్ తెలిపారు..జిల్లాలో ఈ పథకం సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.



### విద్యార్థులతో సహపంక్తి భోజనం

మధ్యాహ్న భోజన పథకం' కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసారు.. సీ ఎస్ తో పాటు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి విద్యార్థిని , విద్యార్థులతో కలిసి స్వీట్ పొంగల్, అన్నం, పప్పుచారు తో కూడిన భోజనాన్ని స్వీకరించారు.. సీ ఎస్ భోజనం చేసిన అనంతరం అక్కడే ఉన్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎమ్ పిసి చదువుతున్న విద్యార్థిని అఖిల తో, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం సిఈసి చదువుతున్న నైసి ల ఎదురుగా కూర్చుని వారితో సంభాషించారు.. భోజనం ఎలా ఉంది? రుచికరంగా ఉందా? ఎలా చదువుతున్నారు? భవిష్యత్తు లో ఏమి అవ్వాలనుకుంటున్నారు.. లక్ష్యాలు ఏంటి? ఉపాధ్యాయులు ఏ విధంగా పాఠాలను బోధిస్తున్నారు?కళాశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.. మీ తల్లిదండ్రులు చాలా కష్టపడి చదివిస్తున్నారని, తల్లితండ్రుల పేరు నిలబెట్టే విధంగా, బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, కేవలం లక్ష్యాలు మాత్రమే పెట్టుకోకుండా వాటిని సాధించేందుకు కష్టపడి చదవాలని ఈ సందర్భంగా సీ ఎస్ విద్యార్థులకు సూచించారు..కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్, డిఎస్పీ మహబూబ్ బాషా, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కల్లూరు తహశీల్దార్ ఆంజనేయులు, కర్నూలు అర్బన్ తహశీల్దార్ వెంకటలక్ష్మి, డివిఈఓ వై.పరమేశ్వర రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సరళ దేవి, ఒకేషనల్ కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపల్ నాగస్వామి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సర్టిఫికెట్లు అందజేసిన : సీనియర్ సివిల్ జడ్జి తంగమణి




పల్లె వెలుగు డిసెంబర్ 04 డోన్ పట్టణం నందు ఫోటాన్ ఇనిస్టిట్యూట్ డైరక్టర్ శేష సాయినాథ్ ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్, ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివ్ కౌన్సిల్ సంస్థ ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ కోర్టు జడ్జి తంగమణి చేతుల మీదుగా సర్టిఫికెట్ లు ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి మరియు ఉద్యోగ అవకాశాలు మెరుగు పరుచుకోవడానికి ఈ నైపుణ్య శిక్షణ ఎంతో ఉపయోగం కలుగు తుంది అని చెప్పారు. అలాగే మహిళలు చట్టాల పట్ల అవగాహనా కలిగి వుండాలని చెప్పారు. తదుపరి సాయినాథ్ మాట్లాడుతూ మహిళలు నైపుణ్యాన్ని సాధించి ఆయా రంగాల్లో నిలదొక్కుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు, ఇనిస్టిట్యూట్ మేనేజర్ స్మిత దేవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## 5 అంగన్వాడి కేంద్రాలలో ఘనంగా ఈ సి సి ఈ డే




దొర్నిపాడు జనవరి 5 పల్లె వెలుగు దొర్నిపాడు మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలతో పాటు దొర్నిపాడు లో గల ఐదు ఐదు అంగన్వాడి కేంద్రాల్లో ఈ రోజు ఉదయం 11-00 గంటలకు %జు జజజు ణాో%. ను ఘనంగా నిర్వహించారు ,ఈ కార్యక్రమంలో సెంటర్ పరిధి లోని ప్రీ స్కూల్ పిల్లల తల్లులు ,పిల్లలు, గరవేతులు, బాలింతలు పాల్గొన్నారు.ఈ సందరరేగా సూపర్వైజర్ ప్రభాకరమ్మ మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్య గురించి అంగన్వాడీ లో జరిగే ప్రీ స్కూల్ కార్యక్రమాల గురించి తల్లులకు తెలియ చేస్తూ3 సంవత్సరాలు నిండిన పిల్లలను కచ్చితంగా అంగన్వాడీ కేంద్రానికి.పంపాలని కోరారు అంగన్వాడీ కేంద్రములో.పిల్లలకు పాలు గుడ్లు.భోజనం ప్రతి రోజు అందిస్తున్నామని అన్నారుఅలాగే పిల్లలకు అన్ని రకాల ఆట వస్తువులు %ూ ా 1ూ ా%2. బుక్స్ అదేవిధంగాఆట పాట కథలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు కనుక ప్రతి తల్లి3సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని ఆమెకోరారు ఈ కార్యక్రమంలో అన్ని అంగన్వాడి కేంద్రాల టీచర్లు ఆయాలు చిన్నారులు పాల్గొన్నారు

## అర్హులైన స్థానికులకే టిడ్కో గృహాలు పంపిణీ చేయాలి

### -సిపిఎం డిమాండ్

నంద్యాల ప్రతినిధి. జనవరి 04 . పల్లె వెలుగు :నంద్యాల పట్టణంలోని గత టిడిపి ప్రభుత్వ హాయంలో మొదలుపెట్టిన టిడ్కో గ ృహాలను వైసీపీ ప్రభుత్వ హాయంలో కొంతమేరకే పూర్తి చేసి వాటి స్థానికులకు కాకుండా ఇతరులకు ఇవ్వడాన్ని సిపిఎం పార్టీగా వ్యతిరేకిస్తున్నామని ఇప్పటికైనా నంద్యాల పట్టణంలో ఉన్న స్థానికులకే టిడ్కో గ ృహాలను పంపిణీ చేయాలని సిపిఎం బ ృందం టిడ్కో గ ృహాలను పరిశీలించి డిమాండ్ చేయడం జరిగింది.ఈ బ ృందంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్ల నరసింహ, కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం, పట్టణ కమిటీ సభ్యులు జైలాన్ పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో టిడ్కో గ ృహాలలో పేదలకు కేటగిరీల ప్రకారము ఇళ్ళను అందజేస్తామని చెప్పి 25000 రూపాయల వరకు వసూలు చేసి నేటి వరకు గ ృహాలను పంచకపోవడం వల్ల బ్యాంకుల నుండి లోన్ కట్టాలని కాల్స్ వస్తున్నాయని మేము ఇంకా ఇళ్లలో చేరలేదు, ఇల్లు ఎలా ఉందో చూడలేదు అని లబ్ధిదారులు వాపోతున్నారని, ఇప్పటికైనా టిడిపి ప్రభుత్వం స్పందించి నిజమైన లబ్ధిదారులకు అందరికీ గ ృహాలను పంపిణీ చేయాలని, స్థానికులకు కేటాయించాలని ఈ గ ృహాలలో ఒక్కరి మీదే 10 గ ృహాలు ఉన్నాయని వాటిపై వెరిఫై చేసి కట్ చేయాలని మున్సిపాలిటీలో ఉన్న గ ృహాల లిస్టును ప్రజలకు అందుబాటులో ఉంచేలా నోటీస్ బోర్డ్ పై పెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే గ ృహాలు పంపిణీ చేసిన వారికి కనీసం మౌలిక వసతులు త్రాగునీరు, రోడ్లు, కాలువలు, వీధి లైట్స్,పాఠశాలలు అవసరమైన వాటిని వెంటనే కల్పించేలా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో లబ్ధిదారులను సమీకరణ చేసి ఆందోళనలు చేసేందుకు సిపిఎం పార్టీ పూనుకుంటుందని అన్నారు.



# సావిత్రిబాయి పూలే, షేక్. ఫాతిమ జయంతి వారోత్సవాలు




నంద్యాల ప్రతినిధి. జనవరి 04 . పల్లె వెలుగు ):సావిత్రిబాయి పూలే, షేక్. ఫాతిమ జయంతి సందరరేగా బాల అకాడమీ నందు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టి.డి.పి. నాయకులైన ఫయాజ్ , ఎస్.ఎండి.అబులైజ్ డాక్టర్. నిరంజన్ స్టేట్ జనరల్ సెక్రటరీ సయ్యద్. ఇమ్రాన్ పాషాస్టేట్ ప్రెసిడెంట్ షేక్.నబి రసూల్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్ తదితరులు మరియు బాల అ కాడమీ పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీలత మేడం పాల్గొన్నారు. ఈ సందరరేగా ముఖ్య అతిథి అయిన ఫయాజ్ మాట్లాడుతూ సావిత్రిబాయి జీవితం ఆమె చేసిన క ృషి ఆదర్శనీయమని చెబుతూ ఆయన బాల అకాడమీ పూర్వపు విద్యార్థినని ఫస్ట్ క్లాస్ వారి నాన్న,అమ్మ నంద్యాలలో ఫ్యామిలీ ఉన్నంతవరకు ఇక్కడే చదువుకున్నానని మళ్లీ ఈ పాఠశాలలో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావడం తనకు ఎంతో సంతోషాన్ని ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఎస్.ఎండి. అబులైజ్ మాట్లాడుతూ స్త్రీలకు చదువు కోసం సావిత్రిబాయి తన జీవితాన్ని త్యాగం చేయడం వలననే ఈరోజు బాలికలందరూ చదువుకుంటున్నారని ఆమె క ృషి మరువలేనిదని తెలిపారు. డాక్టర్ నిరంజన్ మాట్లాడుతూ నేటి కాలంలో విద్యార్థులు ఫోన్, టీవీ చూస్తూ సమయాన్ని వ ృధా అలా కాకుండా గొప్ప వారి జీవితాలను తెలుసుకొని వారు చూపిన మార్గంలో నడవాలని తెలిపారు.మాధవీలత మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే అని ఆమె లాంటి పట్టుదల కార్యసాధన నేటి తరానికి ముఖ్యంగా స్త్రీ సాధికారకతకు చాలా అవసరమని తెలియజేశారు.

ఎం.జి. వి. రవీంద్రనాథ్ మాట్లాడుతూ అల్ మేవ ,ఆల్ ఇండియా ముస్లిం ఎంప్లాయ్ వెలేరే అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ నంద్యాల యూనిట్ శాఖ ఎన్నో వినూత్న కార్యక్రమాలతో ముందుకు వెళ్లి ఎంప్లాయిస్ వెలేరే కోసం కరోనా టైంలో ఉచితరేషన్ కిట్, మెరిట్ విద్యార్థులకు పారితోషకాలు, హెల్త్ క్యాంప్స్ నిర్వహించడం జరిగిందని చెప్పారు.నబి రసూల్ మాట్లాడుతూ మనమందరము సావిత్రిబాయి పూలే నుండి మూడు విషయాలను గమనించ ́వలెను అవి ఏమనగా ఆమె చాలా ధైర్యవంతు రాలు సేవాగుణం మరియు జ్ఞానవంతు రాలు కలిగి మహిళ అని తరానికి ఆమె జీవితం ఒక మార్గదర్శక ́మని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆల్మేయవా నిర్వహించిన వ్యాసరచన వక ృత్వ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు చేతుల మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ఫయాజ్ ని సభ్యులను బాలఅకాడమీ యాజమాన్యం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సావిత్రిబాయి జాతీయ ఉత్తమ అవార్డు పొందిన ప్రిన్సిపల్ మేడం మాధవీలత గారిని ఆల్మేవ సభ్యులు సన్మానించి గౌరవించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టి.డి.పి. నాయకుడు ఫయాజ్ పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి.రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ మాధవీలత, సభ్యులు, పల్లె వెంకటసుబ్బయ్య టి.డి.పి. ఇంచార్జ్ 6 వార్డ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం



**సాలూరులో మంత్రి సంధ్యారాణి ప్రారంభించారు**

**మధ్యాహ్న భోజనం పేద విద్యార్థులకు చాలా ఉపయోగం :మంత్రి సంధ్యారాణి**

**ప్రైవేటుకు ధీటుగా నాణ్యమైన విద్యకు మంత్రి లోకేష్ చర్యలు :మంత్రి సంధ్యారాణి**

**మారక ద్రవ్యాలు, గంజాయి విద్యార్థులు తీసుకోవద్దు బీమంత్రి సంధ్యారాణి**

మన్యం జిల్లా సాలూరు చీఫ్ బ్యూరో జనవరి 4 పల్లె వెలుగు రాష్ట్రంలో గత అయిదేళ్ల అస్తవ్యస్త పాలనలో దెబ్బతిన్న ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసేందుకు విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ నిర్మాణాత్మక చర్యలకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల హాజరుశాతం, ఫలితాల మెరుగుదలకు పలు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,419 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని నిర?యించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి లోకేష్ లాంఛనంగా ప్రారంభిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 398 సమీపంలోని పాఠశాలలకు అనుసంధానమై ఉన్నాయి. అక్కడ భోజనాలను తయారు చేస్తారు. మిగిలిన 77 కళాశాలలకు కేంద్రీక ృత వంటశాలలకు అనుసంధానించారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల మధ్యాహ్న భోజనం అమలుకు ఈ ఏడాది రూ.27.39 కోట్లు. వచ్చే విద్యాసంవత్సరంలో రూ.85.84 కోట్లు ఖర్చుచేయనున్నారు.

మంత్రి లోకేష్ ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలను తీర్చిదిద్దేందుకు చేపట్టిన చర్యలు సతాలితాలనిస్తున్నాయి.

**విద్యాశక్తితో సామర్థ్యం పెంపుదలకు చర్యలు** ఈ ఏడాది రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఎపి మోడల్ స్కూళ్లు, కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, హైస్కూలు ప్లస్ స్కూళ్లలో విద్యనభసిస్తున్న 2లక్షల మందికి పైగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగులను ప్రభుత్వం పంపిణీ చేసింది. బోధనా విధానాన్ని మెరుగుపర్చేందుకు జిల్లా, రీజనల్ స్థాయిలో అకడమిక్ గైడెన్స్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎజిఎంసి)లను ఏర్పాటుచేశారు. ఐఐటి మద్రాసులో శిక్షణ పొందిన నిపుణులైన అధ్యాపకులతో ప్రతిరోజూ సాయంత్రం 4నుంచి 5గంటల వరకు జూమ్ మీటింగ్ ద్వారా విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల్లో మెళుకువలు నేర్పుతున్నారు. క్రమం తప్పకుండా పేరెంట్ %--% టీచర్స్ సమావేశాలను నిర్వహిస్తూ విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు అందజేస్తున్నారు. రోజువారీగా విద్యార్థుల పనితీరు, హెూం వర్క్, గైర్హాజరు వివరాలను వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాచారాన్ని తెలియజేస్తున్నారు.మౌలిక వసతులపై కళాశాలల వారీగా స్టార్ రేటింగ్ ఇచ్చి, మెరుగుదలకు చర్యలు చేపట్టారు.వచ్చే విద్యాసంవత్సరం నుంచి పాఠ్యాంశాల్లో మార్పులు పన్నెండేళ్ల తర్వాత తొలిసారిగా విద్యార్థుల్లో స ృజనాత్మకతకు ప్రాధాన్యతనిస్తూ వచ్చే ఏడాది నుంచి పాఠ్యాంశాల్లో మార్పులు చేపట్టేందుకు చర్యలు చేపట్టారు.జాతీయ విద్యావిధానం -2020కి అనుగుణంగా 2025-26 విద్యా సంవత్సరంలో నూతన పాఠ్య ప్రణాళిక అమలుకు రాష్ట్ర-స్థాయి సబ్జెక్ట్ కమిటీ కసరత్తు చేస్తోంది. సైన్స్ సబ్జెక్టులకు ఎన్‌సిఇఆర్‌టి, పోటీ పరీక్షల సిలబస్‌తో సర్దుబాటు చేస్తూ ఇంటర్ 2వ సంవత్సరం సిలబస్ కూడా తగ్గించేలా నూతన పాఠ్యాంశాలు రూపొందిస్తున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అసెస్‌మెంట్ ప్రక్రియను మరింత సామర్థ్య ఆధారితంగా మార్చడానికి వీలుగా %వీజూ%లు, చిన్న ప్రశ్నలపై ఎక్కువ ద ృష్టి ఉంటుంది.వచ్చే విద్యా సంవత్సరం నుండి %జూూవీజుజు/చీజుజు% పరీక్షల మెటీరియల్, ప్రాక్టికల్ రికార్డులు, పుస్తకాలు ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను అందజేస్తారు. ఒకేషనల్ విద్యార్థులకు డ్యూయల్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ అమలుకు చర్యలు చేపట్టారు. నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (%చీజఎజు%) సహకారంతో ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టారు. ఒకేషనల్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలను పెంచడానికి బోర్డు సర్టిఫికేషన్‌తో పాటు ఎస్ క్యూ ఎఫ్ సర్టిఫికేషన్ కోసం ప్రమాణాలను రూపొందించారు.

**మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత**

రాష్ట్రంలో 353 హైస్కూల్ ప్లస్ స్కూళ్లలో నడుస్తున్న కళాశాలల పనితీరును మెరుగుపర్చేందుకు వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ విద్య పరిధిలోకి తీసుకురానున్నారు. మన బడి %--% మన భవిష్యత్తు పథకం కింద రాష్ట్రంలో 447 కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 307.76 కోట్ల అంచనాలతో పనులను ప్రతిపాదించగా, ఇందుకోసం ఇప్పటివరకు రూ.169.69 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులతో ప్రభుత్వ కళశాలల్లో తాగునీటి వసతి, టాయ్ లెట్ల నిర్మాణం, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్ల ఏర్పాటు, ఫర్నీచర్, ప్రధాన మరమ్మతులు, బ్లాక్ బోర్డులు, కాంపౌండ్ వాల్ నిర్మాణం, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ఏర్పాటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు.





విద్యార్థుల ఉత్తీర?త శాతం పెంపుదలకు వెనుకబడిన విద్యార్థులకు మెంటర్ షిప్ ప్రోగ్రామ్ ను అమలుచేస్తున్నారు. ఇంటర్మీడియట్ విద్యలో నాణ్యత పెంపుదలకు గత ఆరునెలలుగా మంత్రి లోకేష్ చేపట్టిన నిర్మాణాత్మక చర్యలు సతాలితాలు ఇస్తున్నాయి. వచ్చే విద్యాసంవత్సరం నుంచి పూర్తిస్థాయి సంస్కరణల అమలుతో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రానుందతెలిపారు

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం







**-మధ్యాహ్న భోజనం పేద విద్యార్థులకు చాలా ఉపయోగం**

**ప్రైవేటుకు ధీటుగా నాణ్యమైన విద్యకు మంత్రి లోకేష్ చర్యలు**

**మారక ద్రవ్యాలు, గంజాయి విద్యార్థులు తీసుకోవద్దు**

**-మంత్రి ఎన్ఎండి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజాకుమారి**

నంద్యాల ప్రతినిధి. జనవరి 04 . పల్లె వెలుగు ):రాష్ట్రంలో గత అయిదేళ్ల అస్తవ్యస్త పాలనలో దెబ్బతిన్న ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసేందుకు విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ నిర్మాణాత్మక చర్యలకు శ్రీకారం చుట్టారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి మంత్రి ఫరూక్ తెలిపారు. అలాగే ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల హాజరుశాతం, ఫలితాల మెరుగుదలకు పలు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,419 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని నిర?యించారని మంత్రి ఫరూక్ తెలిపారు.ఈ సందరరేగా నంద్యాల ప్రభుత్వ జూనియర్ మహిళ కళాశాలలో శనివారం మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి ఎన్ఎండి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి లాంఛనంగా ప్రారంభిస్తారు.ఈ సందరరేగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు . ఇంటర్మీడియట్ విద్యార్థుల మధ్యాహ్న భోజనం అమలుకు ఈ ఏడాది రూ.27.39 కోట్లు. వచ్చే విద్యాసంవత్సరంలో రూ.85.84 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు . మంత్రి లోకేష్ గారు ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలను తీర్చిదిద్దేందుకు చేపట్టిన చర్యలు సతాలితాలు ఇస్తున్నాయని . ఈ ఏడాది రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఎపి మోడల్ స్కూళ్లు, కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, హైస్కూలు ప్లస్ స్కూళ్లలో విద్యనభసిస్తున్న 2లక్షల మందికి పైగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగులను ప్రభుత్వం పంపిణీ చేసిందని . అలాగే బోధనా విధానాన్ని మెరుగుపర్చేందుకు జిల్లా, రీజనల్ స్థాయిలో అకడమిక్ గైడెన్స్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎజిఎంసి)లను ఏర్పాటు చేశారన్నారు . క్రమం తప్పకుండా పేరెంట్ %--% టీచర్స్ సమావేశాలను నిర్వహిస్తూ విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు అందజేస్తున్నారని . రోజువారీగా విద్యార్థుల పనితీరు, హెూం వర్క్, గైర్హాజరు వివరాలను వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాచారాన్ని తెలియజేస్తున్నారన్నారు . మౌలిక వసతులపై కళాశాలల వారీగా స్టార్ రేటింగ్ ఇచ్చి, మెరుగుదలకు చర్యలు చేపట్టామన్నారు .వచ్చే విద్యాసంవత్సరం నుంచి పాఠ్యాంశాల్లో మార్పులులి పన్నెండేళ్ల తర్వాత తొలిసారిగా విద్యార్థుల్లో స ృజనాత్మకతకు ప్రాధాన్యతనిస్తూ వచ్చే ఏడాది నుంచి పాఠ్యాంశాల్లో మార్పులు చేపట్టేందుకు చర్యలు చేపట్టామన్నారు . జాతీయ విద్యావిధానం -2020 కి అనుగుణంగా 2025-26 విద్యా సంవత్సరంలో నూతన పాఠ్య ప్రణాళిక అమలుకు రాష్ట్ర-స్థాయి సబ్జెక్ట్ కమిటీ కసరత్తు చేస్తుందని . సైన్స్ సబ్జెక్టులకు ఎన్‌సిఇఆర్‌టి, పోటీ పరీక్షల సిలబస్‌తో సర్దుబాటు చేస్తూ ఇంటర్ 2వ సంవత్సరం సిలబస్ కూడా తగ్గించేలా నూతన పాఠ్యాంశాలు రూపొందిస్తున్నారన్నారు . వచ్చే విద్యా సంవత్సరం నుంచి అసెస్‌మెంట్ ప్రక్రియను మరింత సామర్థ్య ఆధారితంగా మార్చడానికి వీలుగా ఎంసిఐ, చిన్న ప్రశ్నలపై ఎక్కువ ద ృష్టి ఉంటుందని . వచ్చే విద్యా సంవత్సరం నుండి ఎమ్సెట్/నీట్ పరీక్షల మెటీరియల్, ప్రాక్టికల్ రికార్డులు, పుస్తకాలు ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను అందజేస్తారన్నారు . ఒకేషనల్ విద్యార్థులకు డ్యూయల్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ అమలుకు చర్యలు చేపట్టారని. నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సహకారంతో ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని. ఒకేషనల్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలను పెంచడానికి బోర్డు సర్టిఫికేషన్‌తో పాటు సర్టిఫికేషన్ కోసం ప్రమాణాలను రూపొందిం చామన్నారు . పుస్తకాలు పంపిణీ చేసిన మంత్రి ఫరూక్‌జనవరి ఒకటవ తేదీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి వచ్చినటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు మిత్రులు శ్రేయోభిలాషులు అభిమానులు తీసుకొనొచ్చినటు వంటి నోటు పుస్తకాలను ఈరోజు ప్రభుత్వ జూనియర్ మహిళా కళాశాలలో మంత్రి ఫరూక్ , కలెక్టర్ రాజకుమారి గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డీఈఓ జనార్దన్ రెడ్డి, డిఐఈఓ సునీత, ప్రభుత్వ మహిళ కళాశాల ప్రిన్సిపల్ సోమశేఖర్ , ఉర్దూ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ కరిముల్లా , ఉర్దూ కాలేజెస్ ఇన్స్పెక్టర్ అస్మద్దీన్ , ఎంఈఓ బ్రహ్మం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పిసి అండ్ పి ఎన్ డి టి యాక్ట్ పై న్యాయ విజ్ఞాన సదస్సు




కడప చీఫ్ బ్యూరో జనవరి 4 పల్లె వెలుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిలింగ్ న్యాయవాదులచే కడప నగరం ఫకీర్ పల్లె నందు గల వివేకానంద మహిళా డిగ్రీ కళాశాల నందు "పిసి అండ్ పి ఎన్ డి టి యాక్ట్ మొదలగు అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందరరేగా మాట్లాడుతూ "పిసి అండ్ పి ఎన్ డి టి యాక్ట్ ప్రకారం మహిళల హక్కుల రక్షణ మరియు నిబంధనలను వివరించారు, బ ృణ హత్యలు చట్టరీత్యా నేరము, లింగ సమానత్వము, లింగ నిష్పత్తి, మహిళల హక్కుల రక్షణ మరియు నిబంధనలు, లీగల్ సర్వీస్ అథారిటీ ఆక్ట్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, ఉచిత న్యాయ సహాయము, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456 మొదలగు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం. శాంత, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. మనోహర్, వివేకానంద మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శ్రీ డి ఎస్ ఆర్ మనోహర్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ఎన్ పి. మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపల్స్, లెక్చరర్స్ మరియు వివేకానంద మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## స్త్రీల హక్కుల కోసం పోరాడిన సావిత్రిబాయి పూలే : ఎస్సై మమత

### మహిళల విద్యకు సావిత్రిబాయి పూలే కృషి



డోన్: పల్లె వెలుగు డిసెంబర్ 04 బాల్య వివాహాలు, సతీ సహగమనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సావిత్రి బాయి పూలే అట్టడుగు వర్గాలు, మహిళల విద్య కోసం చేసిన సేవలు సూార్తిదాయకమని శుక్రవారం సావిత్రిబాయి పూలే ఫాతిమా షైక్ ల జయత్యోంత్సవం వారోత్సవాల సందరరేగా డోన్ పట్టణ బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ విద్యార్థి ఐక్యవేధిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డోన్ రూరల్ ఎస్ ఐ మమత మరియు జి పి ఆర్ ఎస్ ఎస్ ఐ బిందు మాధవి మరియు ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేధిక వ్యవస్థాపకులు పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ, భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రి భాయిా పూలే మహిళా, బాలికల విద్య కోసం ఎంతో క ృషి చేశారన్నారు. దేశంలోనే మొట్టమొదటి బాలికాల పాఠశాలను ఆమె నెలకొల్పారన్నారు. విద్యతోనే మహిళలకు గౌరవం లభిస్తుందని నమ్మిన వ్యక్తి అని అన్నారు. మహిళల విద్య కోసం సావిత్రబాయి చేసిన సేవలను గుర్తిస్తూ ఆమె జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. సామాజిక సంస్కర్తగా, రచయితగా స్త్రీల హక్కుల కోసం పోరాడిన ధీశాలని కొనియాడారు. చివరి క్షణం వరకూ నమ్మిన సిద్ధాంతాల కోసం అలుపెరగని పోరాటం యోధురాలన్నారు. వితంతు వివాహాలు జరిపిన మహెూన్నతురాలు సావిత్రభాయి పూలే అని, తన భర్త జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక సేవలో కొనసాగారని మంత్రి సవిత తెలిపారు. సావిత్రిభాయి పూలే పోరాట సూార్తి నేటి యువతకు ఆచరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏం ఈ ఓ ప్రభాకర్, స్కూల్ హెడ్ మాస్టర్ మైమునిస, స్టేట్ ఉత్తమ ఉపాధ్యాయు అవార్డ్ గ్రహీత సురేష్ బాబు, విద్యార్థి సమైక్య గౌరవ అధ్యక్షులు భారత్ కుమార్,మహిళ ఐక్యవేధిక రాష్ట్ర అధ్యకురాలు నంది విజయ లక్ష్మి మరియు ప్రవేటు స్కూల్ టీచర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ బాల్య దశ సంరక్షణ, విద్యపై అవగాహన...

చాగలమర్రి, జనవరి 4 పల్లె వెలుగు చాగలమరి మండలంలోని వివిధ గ్రామాలలో ని అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్వ బాల్యదశ సంరక్షణ, విద్యపై పూర్వ ప్రాథమిక విద్యార్థులకు తల్లిదండ్రులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ చాగలమర్రి మండల సూపర్వైజర్ సుశీల, సచివాలయ మహిళా సంరక్షకురాలు ప్రసన్న హాజరయ్యారు. ఈ సందరరేగా సుశీల మాట్లాడుతూ పిల్లల అభివ ృద్ధి అంచనా, శారీరక ,సామాజిక, వ్యక్తిగత ,భాషాభివ ృద్ధి తో పాటు ప్రాథమిక విద్యలో నేర్చుకునే పద్ధతులు గురించి వివరించారు. ఈ పద్ధతుల ద్వారా పిల్లలకు మేధో వికాసం అభివ ృద్ధి కలుగుతుందన్నారు. చాగలమర్రి న్యూ ఎస్సీ కాలనీలోని 3 వ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్లు హసీనా, వహీదా, చంద్రకళ, మై మూన్, ఇందుమతి, రహమత్, మాకు చాన్, 11 సెంటర్ కళావతి తో పాటు గొట్లూరు, మద్దూరు, జ్ఞనాపురం, పెద్ద భోజనం చిన్న భోద నం, చక్రవర్తపల్లె చిన్న వంగలి, తిప్పనపల్లె, మూడు రాళ్లపల్లె, కదిరిపురం, పెద్ద వంగలి, రాంపల్లి, చింతలచెరువు, ముత్యాలపాడు, శెట్టి వీడు, మల్లె వేముల, గ్రామాలలో కూడా ఈసీసీ ఈ డే కార్యక్రమాలను నిర్వహించారు



# భూ వివాదాలు లేని గ్రామాలే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు



**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**చాపాడు మండలం.. భద్రిపల్లి గ్రామ రెవెన్యూ సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్**

**వైయస్సార్ జిల్లా, చీఫ్ బ్యూరో జనవరి 4 పల్లె వెలుగు** : రాష్ట్ర ప్రభుత్వం భూ వివాదాలు లేని గ్రామాలే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని ఇందులో భాగంగా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శనివారం చాపాడు మండలం.. భద్రిపల్లి గ్రామంలోని.. సచివాలయం ఆవరణలో గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.

రెవెన్యూ సదస్సులో ముందుగా.. తాసిల్దార్ భద్రిపల్లి గ్రామంలో 862 ఖాతాలకు సంబంధించి 686 మందికి వన్ బి అడంగల్ రైతులకు అందజేయడం జరిగిందన్నారు. మీ ఖాతాలోని రికార్డులో పరిశీలించుకుని రెవెన్యూ సమస్యలపై అర్జీలు సమర్పించాలని కోరారు. అనంతరం ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఇందులో ఎక్కువగా సర్వేనెంబర్లో తప్పులు దొర్లాయని,మిగులు భూముల సమస్యలు, ఆన్లైన్లో భూ వివరాలు చూపడం లేదని, బెంగళూరు అమరావతి నేషనల్ హైవే లో వున్న భూములకు దారిలేకుండా పోయిందని అర్జీదారులు వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ కు తెలపగా...అర్జీలన్నింటిని తనిఖీ చేసి త్వరితగతిన పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్క అర్జీదారుని దరఖాస్తులు ఆన్లైన్ చేసి అర్జీదారులకు రసీదులు అందజేశారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి రెవెన్యూ సిబ్బందికి వచ్చి మీ భూ సమస్యలను పరిష్కరించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని తెలిపారు. ఇందుకు సంబంధించి మీ గ్రామంలో ఉన్న మొత్తం ఖాతాలకు సంబంధించి రెండు రోజులు ముందే 1బి అడంగల్ పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. మీ రెవెన్యూ రికార్డులను పరిశీలించుకొని తప్పులు దొర్లితే రెవెన్యూ అధికారులకు అర్జీలు రూపంలో ఇస్తే వాటిని పరిశీలించి ప్రణాళికాబద్ధంగా వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.ముఖ్యంగా ఈ గ్రామంలో అన్నదమ్ముల సమ్యస్యలు,సరిహద్దు సమస్యలు ఎక్కువగా వచ్చాయని సమన్వయంతో అందరూ కలసి వస్తే రెవెన్యూ సిబ్బంది వాటిని పరిష్కరించడంలో మరింత సులభతరం అవుతుందని అన్నారు.చుక్కల భూములకు సంబంధించి సాధ్యమైనంతవరకు పరిష్కారం అయ్యాయని ఇంకా మిగిలి ఉన్న సమస్యలకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పరిష్కరిస్తామన్నారు. ఈ నాం భూములు సమస్యలను కూడా ప్రత్యేకంగా పరిష్కరిస్తామని తెలిపారు. చిన్న చిన్న సమస్యలను వీలైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించేందుకు ప్రాధాన్యతను ఇస్తున్నామని చెప్పారు. రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రభుత్వ సేవలన్నీ పూర్తిగా ఉచితంగా పొందవచ్చునని, ప్రజలు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పారు.వచ్చిన ప్రతి ఆర్జీలను నిరీ?త వ్యవధిలోగా పరిష్కరిస్తామని చెప్పారు. ప్రతీ అర్జీకి రసీదును అందజేస్తామన్నారు. చిన్న సమస్యపైన కూడా అర్జీ అందజేయవచ్చునని చెప్పారు. 45 రోజుల్లోగా అర్జీదారులు అందించిన వినతులను పరిష్కరిస్తామని తెలిపారు.తాహసిల్దారు,వీఆర్వో, సర్వేయర్ గ్రామంలో కు అందుబాటులో ఉంటారని ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే అర్జీలు సమర్పించాలని అన్నారు. ఈ గ్రామంలో రీ సర్వేలో డాక్యుమెంట్ లలో విస్తీరం , గట్టులు సమస్యలు పై కూడా అర్జీలు వచ్చాయని వాటన్నింటికి ప్రాధాన్యమిచ్చి త్వరితగతిన పరిష్కార మార్గం చూపుతామన్నారు. రీ సర్వే జరిగిన గ్రామాల్లో స్పెషల్ మొబైల్ కోర్టు



ఏర్పాటు చేశామని అందులో అర్జీలు సమర్పిస్తే రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తారన్నారు. జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ప్రజలందరూ అధికారులకు సహకారం అందించాలని కోరారు.మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూ సమస్యలను పరిష్కరించాలన్న లక్ష్యంతో రెవెన్యూ సదస్సులు శ్రీకారం చుట్టారన్నారు.రీ సర్వేలు జరిగిన గ్రామాలలో ఎక్కువ భూ సమస్యలు ఏర్పడ్డాయని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. భూ వివాదాల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులను ప్రతి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందన్నారు ప్రతి సమస్యకు 45 రోజుల్లో పరిష్కార మార్గం చూపుతామన్నారు. అలాగే ప్రతి అర్జీదారునికి రసీదు కూడా ఇస్తామన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలపై సీఎంఓ స్థాయిలో మానిటరింగ్ ఉందని తెలిపారు.ఈ గ్రామంలో మిగులు భూమినీ సర్వే చేయించి పరిష్కరిస్తే చాలావరకు సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.భూ సమస్యల పరిష్కారానికిపాలనలో జిల్లా యంత్రాంగం సహాయ సహకారాలతో.. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గత 5 సంవత్సరాల కాలంలో ప్రజలు అనుభవించిన కష్టాల నుండి బయటపడతామన్న కాంక్షతో ప్రజలు ఉన్నారన్నారు. ఈ ప్రభుత్వంలో అధికారులు ప్రజల మధ్య స్నేహపూర్వక వాతావరణం కొనసాగుతోందన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్డిఓ సాయి శ్రీ , తహశీల్దార్ రమా కుమారి, ఎంపీడీవో వీర కిషోర్,మండల అధ్యక్షుడు సుధాకర్,గ్రామ రెవెన్యూ సిబ్బంది, స్థానిక నాయకులు, అర్జీదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణ సైబర్ నేరగాళ్ల జాగ్రత్త వహించండి.



**గడివేముల పల్లె వెలుగు** నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ నేరగాళ్ల చేస్తున్న యాప్ల యందు అలాగే మహిళల రక్షణ యందు ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి అన్నారు. శనివారం నాడు పాణ్యం నియోజకవర్గం గడివేముల మండల పరిధిలోని గడిగేరేవుల జిల్లా పరిషత్ పాఠశాల యందు నంద్యాల ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నేటి సమాజంలో ప్రస్తుతం జరిగే నేరాల పైన మరియు మహిళల సంబంధిత నేరాల పైన పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందఠరేగా గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి మాట్లాడుతూ మహిళలపై జరిగే అఘాయిత్యాలు, బాలికల సంరక్షణ చట్టం(ఫోక్సో చట్టం), సైబర్ క్రైమ్ , బాల్యవివాహాలు, రహదారి భద్రత నియమాలు, మొదలగు అంశాల పైన విద్యార్థులకుఅవగాహన కల్పించారు. ప్రస్తుతం సమాజంలో ఆడపిల్లలు మహిళలు యువత ఎదుర్కొంటున్న సవాల గురించి వివరించారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఒక్కసారి అలవాటు పడితే మీ బంగారు భవిష్యత్తు జీవితాన్ని నాశనం చేస్తాయని తెలిపారు. అపరిచితుల నుండి వచ్చే ఫోన్ లింకులపై క్లిక్ చేసేటప్పుడు లేదా డౌన్లోడ్ చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని తెలియజేశారు. ఎవరైనా లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే మరియు మైనర్లు వాహనం నడిపిన వారి వాహనాన్ని సిజ్ చేసి వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేయాల్సి వస్తుందని అన్నారు. క్రమశిక్షణతో బాధ్యతగా చదువుకొని మీయొక్క తల్లిదండ్రులకు సమాజానికి ఉపయోగపడాలని సూచించారు విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణ కలిగి చదువుకున్నటువంటి వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియ చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి తో పాటు పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా కొనసాగుతున్న పోలీసు కానిస్టేబుల్ నియామక దేహ ధారుఢ్య పరీక్షలు

**పరీక్షలను పర్యవేక్షించిన కడప జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు**



**కడప చీఫ్ బ్యూరో జనవరి 4 పల్లె వెలుగు** పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా కడప ఉమ్మడి జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కడప నగర శివార్లలోని జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం(డి.టి.సి) లో దేహదారుఢ్య పరీక్షలను అయిదవ రోజు శనివారం కడప జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు పర్యవేక్షించారు.

**ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ...**

పోలీసు కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షను పూర్తి చేసిన అభ్యర్థులకు ఫిజికల్ మెజర్ మెంట్, ఫిజికల్ ఎఫిషియన్సి టెస్ట్ లకు ఉమ్మడి కడప జిల్లాలో 4,492 మంది అభ్యర్దులు పాల్గొంటున్నారన్నారు. అయిదవ రోజు శనివారం 600 మంది అభ్యర్థులకు గాను 373 మంది పరీక్షలకు హాజరయ్యారు. 229 మంది క్వాలిఫై అయ్యారు. ప్రతి రోజు అభ్యర్థులకు మొదటగా సర్టిఫికెట్స్ పరిశీలన, ఎత్తు, ఛాతీ వంటి ఫిజికల్ మెజర్ మెంట్స్ చేస్తారు. తర్వాత బయోమెట్రిక్ తీసుకుంటారు.

దేహదారుఢ్య పరీక్షలలో భాగంగా 1600 మీటర్లు, 100 మీటర్లు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. దేహ దారుఢ్య పరీక్షల దగ్గర ఎక్కడ కూడా ఎలాంటి ఆరోపణలు, పొరపాట్లకు తావు లేకుండా ఆధునిక ఆర్.ఎఫ్.ఐ.డి కంప్యూటరైజ్డ్ టెక్నాలజితో పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. డిజిటల్ గా, పారదర్శకంగా ఈవెంట్స్ నిర్వహిస్తున్నామన్నారు. దేహదారుఢ్య పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు వెరిఫికేషన్ కోసం ఖచ్చితంగా ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావాలని, నోటిఫికేషన్ వచ్చిన తర్వాత జారీ చేసిన లేటెస్ట్ కుల ధృవీకరణ సర్టిఫికెట్ , నాన్ క్రిమిలేయర్ సర్టిఫికెట్లు తీసుకురావాలన్నారు. వాటితో పాటు ఆధార్, స్టేజ్ -2, స్టడీ, మార్క్స్ లిస్ట్స్, అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ సర్టిఫికెట్లు అటెస్ట్ చేసినవి తప్పనిసరిగా తీసుకుని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) శ్రీ కె.ప్రకాష్ బాబు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ బి.రమణయ్య డి.ఎస్.పిలు, సి.ఐలు, ఆర్.ఐలు, ఎస్సైలు, ఆర్.ఎస్సైలు, ఐ.టి కోర్ టీమ్, డిపిఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల లబ్ధి



**-లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి వేడుకలు**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి. జనవరి 04 . పల్లె వెలుగు** ):రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శనివారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి సందఠరేగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఫాతిమా, డిఇఓ జనార్ధన్ రెడ్డి, జాతీయ అంధుల సంస్థ అధ్యక్షులు అనిల్, సుబ్రహ్మణ్యం, పుష్పరాజు, జనరల్ సెక్రెటరీ మహేశ్వర్ రెడ్డి, విజువల్లి చాలెంజ్డ్ ఎంప్లాయ్ ప్రెసిడెంట్ ఓబులేష్, వీరేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల లబ్ధిని చేకూరుస్తోందన్నారు. ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా సాంకేతికతను అప్డేట్ చేసుకుంటూ వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకునే ప్రయత్నం చేయాలని విభిన్న ప్రతిభావంతులను సూచించారు. 217 సంవత్సరాల తర్వాత కూడా ఫ్రాన్స్ లో జన్మించిన లూయిస్ బ్రెయిలీని స్మరించుకుంటూ వేడుకలు నిర్వహించుకుంటున్నామని అలాంటి మహనీయ వ్యక్తులు సూర్తిగా తీసుకొని మసులుకోవాలన్నారు. విభిన్న ప్రతిభావంతులు మనసున్న పెద్ద వాళ్ళని... కల్మషం లేని వ్యక్తులని ఒకటి లోటున్నా ఇంకొక ప్రతిభ భగవంతుడు ఖచ్చితంగా ఇస్తారని ఎన్ని కష్టాలు వచ్చినా ఎదుర్కొనే శక్తి తమలో ఉండాలని కలెక్టర్ అన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కింద సబ్సిడీ రుణాలు, చిన్న వ్యాపారాలు చేసుకునేందుకు ముద్రా రుణాలు, విశ్వకర్మ యోజన పథకం కింద యూనిట్ల మంజూరుకు సంబంధించిన రుణాలన్నీ అర్హులైన వాళ్లందరికీ మంజూరు చేస్తామన్నారు.అంధత్వంతో ఉన్న వ్యక్తులకు పునాది అయిన లిపిని మర్చిపోకుండా నిరంతరాయంగా కొనసాగిస్తూ సామర్థ్యం కలిగిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. బోగస్ పెన్షన్ తీసుకుంటున్నట్లు సభ్యులు లేవెత్తిన లేవనెత్తిన




అంశాలపై కలెక్టర్ ప్రస్తావిస్తూ రీ వెరిఫికేషన్ నిర్వహించి అనర్హులను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. శారీరక వైకల్యం 40 శాతం పైబడి ఉన్న విభిన్న ప్రతిభావంతులకు మెడికల్ సర్టిఫికెట్లు మంజూరు చేస్తామన్నారు. అర్హత కలిగిన వ్యక్తులకు అంత్యోదయ, అన్న యోజన కార్డుల మంజూరుపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అర్హత గల విభిన్న ప్రతిభావంతులకు రెండు సెంట్ల స్థలాన్ని కూడా కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో 11వేల టిట్కో గృహాలు వున్నాయని విభిన్న ప్రతిభావంతులకు క్రింది పోర్షన్ లో ప్లాట్లు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ గా తాను వచ్చిన తొలి రోజుల్లోనే విభిన్న ప్రతిభావంతులు అధికారులను కలిసేందుకు అవసరమైన రాంపు, రైలింగ్, వీల్ చైర్స్ ఏర్పాటు చేశామన్నారు.

## ఎస్సీ కుల గణనపై జాబితా ప్రకటనకు జనవరి 17 వరకు పొడిగింపు :జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో: జనవరి 4,పల్లె వెలుగు**

జిల్లాలో ఎస్సీ కుల గణనపై జాబితా ప్రకటనకు జనవరి 17 వరకు పొడిగించడం జరిగిందని, జనవరి 7 వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని జరుగుతోందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు

ఎస్సి జనాభా, వారి వివరాలు.. పేరు, ఆధార్ నంబరు, పుట్టిన తేదీ, వయసు, ఉపకులం, మరుగుదొడ్డి సౌకర్యం, తాగునీటి సౌకర్యం, విద్యార్హత, వృత్తి, వ్యవసాయం, ఇతర వివరాల పై సోషల్ ఆడిట్ నిర్వహించడం జరుగుచున్నదని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటిలలోని గ్రామ, వార్డు సచివాలయములలో నోటీసు బోర్డు నందు షెడ్యూల్ కులాల వారి జాబితాను డిసెంబర్ 26వ తేదీన ప్రకటించడం జరిగిందన్నారు. తదుపరి మార్పులు, చేర్పులకు అభ్యంతరాలను జనవరి 7 వరకు వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. షెడ్యూల్ కులంకు సంబందించిన వారు వారి వివరాలను సచివాలయాలలో పబ్లిష్ చేయబడిన జాబితాను పరిశీలించుకోవాలని తెలిపారు. అర్జీలు ఆధారంగా ఆన్లైన్ చేయుట, మార్పులు, చేర్పులు వివరాలు వెరిఫికేషన్ చేయుటకు జనవరి 11, 2025 వరకు గడువుగా నిర?యించడం జరిగిందన్నారు. మార్పులు, చేర్పులు అనంతరం కులం వారిగా జాబితాలను గ్రామ వార్డు సచివాలయాల్లో జనవరి 17వ తేదీన ప్రకటించడం జరుగుతుందన్నారు. డేటాపై అభ్యంతరాలను వీఆర్వో స్వీకరిస్తారని, వీటిని మూడు దశల్లో తనిఖీ చేస్తారని తెలిపారు. పౌరుల నుంచి వచ్చిన అభ్యంతరాలను వీఆర్వో పరిశీలించి వివరాలను సంబందిత రెవిన్యూ అధికారికి నివేదిస్తారని ఆమె తెలిపారు. వీటిని పునఃపరిశీలించి తహసీల్దారుకు సిఫారసు చేస్తారని, తహసీల్దారు, వీఆర్వో నివేదికలోని వివరాలు పరిశీలించి, తుది ఆమోదం తెలిపి ఆ వివరాలు పోర్టల్లో పొందుపరచడం జరుగుతుందని తెలిపారు.



## లూయిస్ బ్రెయిలీ 215 వ జన్మదిన వేడుకలు



**నంద్యాల బ్యూరో. జనవరి 04 . పల్లె వెలుగు** లూయిస్ బ్రెయిలీ 215 వ జన్మదినమును పునస్కరించుకుని స్థానిక నంద్యాల జిల్లా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణయ ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో డిజేబుల్డ్ రైట్స్ వెలోఠరే అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డీపీ మస్తాన్ వలి, డిస్టిక్ డిజేబుల్డ్ ఎంప్లాయిస్ వెలోఠరే అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ ,జనరల్ సెక్రటరీ జహీరుద్దీన్ , ఆదరణ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరియదాసు , ప్రతాప్ రెడ్డి, దివాకర్ రెడ్డి , మద్దిలేటి, రమేష్ పాల్గొన్నారు.





# విద్యతోనే ఉజ్వల భవిత.

**ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యారంగంలో విశేష సంస్కరణలు.**

**అవకాశాలను అందిపుచ్చుకుని విద్యార్థులు బంగారు భవిష్యత్తు పొందాలి.**

**-మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష?ప్రసాదు**

**స్థానిక వీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం.**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం చీఫ్ బ్యూరో జనవరి 4 పల్లె వెలుగు "విద్యతోనే ఉజ్వల భవిత ఉంటుంది. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యారంగంలో విశేష సంస్కరణలు అమలు చేస్తున్నాం.అవకాశాలను అందిపుచ్చుకుని విద్యార్థులు బంగారు భవిష్యత్తు పొందాలి." అని మైలవరం శాసనసభ్యులువసంత వెంకట క ృష?ప్రసాదు పేర్కొన్నారు. మైలవరంలోని వీ.వీ.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని గౌరవ మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట క ృష?ప్రసాదు శనివారం లాంఛనంగా ప్రారంభించారు. మెనూలో చేర్చిన ఆహార పదార్థాలు పరిశీలించారు. రుచితో పాటు శుచిగా భోజనాన్ని విద్యార్థులకు అందించాలని అధికారులను ఆదేశించారు. ముందుగా ప్రార్ధనా గీతాన్ని ఆలపించారుఈ సందర్భంగా శాసనసభ్యులు క ృష?ప్రసాదు మాట్లాడుతూ నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలులోకి తీసుకువచ్చారు. ఇంటర్మీడియట్ విద్యను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర మానవ వనరుల అభివ ృద్ధి, ఐటి ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ నిర్మాణాత్మక చర్యలకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,419 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని నిర?యించారు. గత ప్రభుత్వ విధానాలతో నిర్వీర్యమైన ఇంటర్ విద్యను గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం నిర?యించింది. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల హాజరుశాతం, పోషకాహారం పంపిణీ, అత్యుత్తమ ఫలితాల సాధనకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకే భోజన మెనూలో కూడా మార్పులు చేసింది.జూనియర్ కళాశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సంకల్ప్ పేరిట వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నారు. దీనికోసం సాయంత్రం అదనంగా గంట సమయం కళాశాలలో స్టడీ అవర్ ఏర్పాటు చేశారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణతో విద్యార్థులు స్టడీ అవర్స్ ను సైతం చక్కగా సద్వినియోగం చేసుకోవాలి.అధ్యాపకులు అంకితభావంతో పనిచేయాలి. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా వారిని నిరంతరం పర్యవేక్షించాలి. ముఖ్యంగా దినదినాభివ ృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని స ృజనాత్మకతను పెంచుకోవడానికి వినియోగించాలి. స్మార్ట్ ఫోన్లను, కంప్యూటర్లను, వాటిలో ఉండే సమాచారాన్ని సద్వినియోగం చేసుకోవాలి. వాటివల్ల మంచి ఎంత ఉంటుందో...చెడు కూడా అంతే ఉంటుంది. మంచిని గ్రహించి, చెడుకు దూరంగా ఉండాలి. విద్యార్థులు సానుకూల ద ృక్పథం, క్రమశిక్షణ, పట్టుదల, సమయసూర్తీ, కార్యదీక్ష, అంకితభావం, తెలివితేటలు, చురుకుదనం కలిగిఉండాలి. ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలనే తపన కలిగిఉండాలి. విద్యార్థుల తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చాలి. భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పిన విధంగా కలలు కని, వాటిని సాకారం చేసుకోవాలి. నేడు గొప్పవాళ్లుగా ఎదిగిన ఎందరోమహానుభావులందరూ ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నారు.

డ్రగ్స్, గంజాయి వంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులకు ప్రేరణ కలిగించే గొప్పవాళ్ళ విజయాలను వివరించారు. అనంతరం పి.ఆర్.టి.యు క్యాలెండర్లు, సేన దినపత్రిక క్యాలెండర్లను శాసనసభ్యులు క ృష?ప్రసాదు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో ఘనంగా ఈసీసీ డే వేడుకలు.



జూపాడుబంగ్లా జనవరి 4 పల్లె వెలుగు మండల పరిధిలోని పోతులపాడు గ్రామంలోని శనివారం అంగన్వాడి కేంద్రం నందు అంగన్వాడి కార్యకర్తలు భారతి హేమలత ఆధ్వర్యంలో ఈసీసీ డే స్కూల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ నిర్మలమ్మ హాజరయ్యారు. ప్రీ స్కూల్ కార్యక్రమంలో పిల్లలతో పాటుగా వారి తల్లిదండ్రులతో చేసి, మంచి అలవాట్లు, సంభాషణ, ఆటపాటలు, శాస్త్రీయ పరిజ్ఞానం మొదలైన కార్యక్రమాలు తల్లిదండ్రుల ఆధ్వర్యంలో పిల్లలతో చేయించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ పిల్లలకు అంగన్వాడి కేంద్రంల ద్వారా ప్రీస్కూల్ విద్య ప్రాముఖ్యత బాలి ఆరంభ దశలో అతి ముఖ్యమైన భాగాల్లో పూర్వ ప్రాథమిక విద్య ఒక్కటన్నారు. అనంతరం సర్పంచ్ నిర్మలమ్మ మాట్లాడుతూ నేడు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం అందించడము జరుగుతుందన్నారు. పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపిస్తూ, అంగన్వాడి కేంద్రాల నందు గర్భవతులకు మరియు బాలింతలకు అందించే పోషకాహార పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విస్టోరియా అంగన్వాడి ఆయాలు,చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు: జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



ఏలూరు/దెందులూరు చీఫ్ బ్యూరో, జనవరి, 4 పల్లె వెలుగు గ్రంధాలయాలు విజ్ఞాన బాండాగారాలని, విద్యార్థుల వాటిని ఉపయోగించుకుని తమ విజ్ఞానాన్ని పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విద్యార్థులకు సూచించారు. కొవ్వలి జిల్లా పరిషత్ హై స్కూల్ లో గ్రంథాలయాన్ని సందర్శించి, అందులోని పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా లైబ్రరీ లో అందుబాటులో ఉన్న పుస్తకాలను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ విద్యార్థినీ, విద్యార్థులు పుస్తక పఠనాన్ని ఒక అభిరుచిగా చేసుకోవాలన్నారు. పాఠశాలలోని గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులకు ఏ అంశాలలో అభిరుచి ఉందొ తెలుసుకుని, అందుకు సంబందించిన పుస్తకాలను లైబ్రరీలో వారికి అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాద్యాయులు శర్మ ని కలెక్టర్ ఆదేశించారుఈ కార్యక్రమంలో ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, జిల్లా విద్యా శాఖాధికారి వెంకట లక్ష్మమ్మ, తహసీల్దార్ సుమతి, ఎంపిడిఓ శ్రీదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.ఎల్. ఎన్ .వి.జి. శర్మ, సర్పంచ్ మధులత, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ గణేష్ కుమార్, ప్రభ ృతులు పాల్గొన్నారు



# ఏలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం



**పథకాన్ని ప్రారంభించిన జిల్లాపరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాక్రిష్ణయ్య (చంటి)**

ఏలూరు, చీఫ్ బ్యూరో జనవరి, 4 పల్లె వెలుగు ఏలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని' జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాక ృష?య్య (చంటి)లతో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రారంభించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించి, వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాలల్లో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం విద్యాభివ ృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న క ృషికి, చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి విద్యే ప్రథమ ప్రాధాన్యతగా చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కె. వెట్రిసెల్విసూచించారు. విద్య ద్వారానే అభివ ృద్ధి సాధ్యమని, ప్రతీ విద్యార్థి కష్టంతో కాక ఇష్టంతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి వెళ్లాలన్నారు. ఇంతవరకు ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కూడా 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' ద్వారా విద్యార్థినీ, విద్యార్థులకు శనివారం నుండి భోజనం అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 19 కళాశాలల్లోని 3860 మంది విద్యార్థినీ, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తో పాటు, 'సర్వేపల్లి రాధాక ృష?న్ విద్యార్థి మిత్ర' పథకం ద్వారా పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు అందిస్తున్నామన్నారు. కళాశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచే దిశగా విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక ద ృష్టి కేంద్రీకరించి వారికి స్టడీ మెటీరియల్ కూడా అందించి, విద్యా బోధన చేస్తున్నారన్నారు. . ఏలూరుశాసనసభ్యులు బడేటి రాధాక్రిష?య్య (చంటి) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. పాఠశాల విద్యార్థులతోపాటు కళాశాల విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం, పాఠ్య, నోట్ పుస్తకాలు అందించడం శుభపరిణామమమన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి: జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఏలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ



విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, క్రీడా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం సందర్భంగా కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు తమకు టాయిలెట్స్ సౌకర్యం, క్రీడా సౌకర్యం, పరికరాలు అందించాలని కలెక్టర్ ను కోరగా వెంటనే వాటిని ఏర్పాటుచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా కళాశాలలో కూడా మధ్యాహ్న భోజన పథకం, పాఠ్య, నోట్ పుస్తకాలు అందించడంపై విద్యార్థినీ, విద్యార్థులు తమ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓఅచ్యుత్ అంబరీష్, జిల్లా విద్యా శాఖాధికారి వెంకట లక్ష్మమ్మ, ఆర్టీసీ విజయవాడ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, తహసీల్దార్ శేషగిరిరావు, ఏలూరు నగరపాలక సంస్థ కో ఆప్షన్ మెంబెర్ ఎస్.ఎం. ఆర్. పెదబాబు, కళాశాల ప్రిన్సిపాల్ గిరిబాబు, ప్రభ ృతులు పాల్గొన్నార

# నాటుసారా స్వాధీనం, వ్యక్తి అరెస్ట్, కేసు నమోదు

**ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు.**



నందికొట్కూరు జనవరి 4( పల్లె వెలుగు కర్నూలు జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా ఎక్సైజ్ అధికారి రవికుమార్ సూచనల మేరకు ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు, ఎస్సై జగ్రుల మరియు సిబ్బందితో కలిసి శనివారం మండల పరిధిలో దామగట్ల గ్రామం లో ఆకస్మిత దాడులు కొనసాగించారు. ఈ దాడుల్లో నాటుసారా అమ్ముతున్న, బోయ దుర్గేష్ (49) వద్ద, 05 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ తెలియజేశారు. నాటుసారా తయారీ విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుళ్లు కుమారి, శంకర్ నాయక్, పద్మనాభం, కానిస్టేబుళు శివన్న, మధు ప్రసాద్ పాల్గొన్నారు..

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి,మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్.**

, కడప చీఫ్ బ్యూరో జనవరి 4 పల్లె వెలుగు విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారుశనివారం మైదుకూరు ఉర్దూ మీడియం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జూనియర్ కళాశాల విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న పథకం నేడు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానుందని ఇందులో భాగంగా ఈ రోజు మైదుకూరు ఉర్దూ మీడియం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఇప్పటివరకు ఈ పథకాన్ని 10వ తరగతి వరకే అమలు చేస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో నేడు జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఈ పథకం ద్వారా పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. మంచి భోజనం,విద్య,సదుపాయాలు అందించి విద్యార్థులను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ జూనియర్ కళాశాలకు చాలా అనుబంధం ఉందని ఎంతో శ్రమపడి ఈ కళాశాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఇదే కళాశాలలో మిడ్ డే మీల్స్ కార్యక్రమం ప్రారంభోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మైదుకూరు నియోజకవర్గం లో అన్ని రకాల అభివ ృద్ధి పనులకు తోడ్పాటున అందిస్తున్న జిల్లా కలెక్టర్ కు క ృతజ్ఞతలు తెలిపారు. రాబోవు కాలంలో ఇంకా ఈ ఉర్దూ మీడియం జూనియర్ కళాశాలను అభివ ృద్ధికి క ృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమానంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ లు విద్యార్థులకు భోజనం వడ్డించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు ఆర్డీవో చంద్రమోహన్, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారిని సరస్వతి,ప్రిన్సిపల్ సర్వేశ్వర్ రెడ్డి, విద్యాశాఖ అధికారులు, స్థానిక నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వైకుంఠ ఏకాదశికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు



## - టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్. నాయుడు
## సామాన్య భక్తులకు పెద్ద పీట

**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 4పల్లె వెలుగు** భక్తులు సంయమనంతో టోకెన్లు పొంది స్వామి వారిని దర్శించుకోవాలని విజ్ఞప్తి వైకుంఠ ఏకాదశి నేపథ్యంలో సామాన్య భక్తులు ప్రశాంతంగా శ్రీవారిని దర్శించుకునేలా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారని టిటిడి ఛైర్మెన్ బీఆర్. నాయుడు తెలిపారు. 2025 జనవరి 10 నుండి 19వ తేదీ వరకు భక్తులు శ్రీవారి దర్శించుకునేందుకు వీలుగా టిటిడి అధికారులు, మునిసిపల్ అధికారులు, పోలీసు అధికారులతో కలిసి శనివారం రామచంద్ర పుష్కరిణి వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందరరేగా ఛైర్మెన్ మీడియాతో మాట్లాడుతూ, భక్తులు సంయమనం పాటించి శ్రీవారిని దర్శించుకోవాలని సూచించారు. 10 రోజుల పాటు భక్తులు వైకుంఠ ద్వార దర్శనం చేసేందుకు వీలుగా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. జనవరి 10, 11, 12 తేదీలకు సంబంధించి జనవరి 9వ తేదీన ఉదయం 5 గం.ల నుండి 1.20 లక్షల టోకెన్లు జారీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. ఇందుకోసం తిరుపతిలోని 8 కేంద్రాలలో 90 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 94 కౌంటర్లలో టోకెన్లు మంజూరు చేస్తారన్నారు. తిరుపతిలో ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విషు?నివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, భైరాగిపట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అదేవిధంగా తిరుమల స్థానికుల కొరకు తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాట్లు



చేస్తున్నారు. జనవరి 13 నుండి 19వ తేదీ వరకు ఏరోజుకారోజు ముందు రోజు టోకెన్లను తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విషు? నివాసంలలో మాత్రమే టోకెన్లు జారీ చేసేందుకు వీలుగా పనులు జరుగుతున్నాయని తెలిపారు. తిరుపతిలో భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, బారికేడ్లు, షెడ్లు, భద్రత, తాగునీరు, మరుగుదొడ్లు తదితర పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో ఎం.గౌతమి, సివిఎస్వో శ్రీధర్, మునిసిపల్ కమిషనర్ ఎన్ మౌర్య, టిటిడి సీఈ సత్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్న నాయకులు.



**నందికొట్కూరు జనవరి 4 పల్లె వెలుగు** నంద్యాల పార్లమెంట్ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శనివారం టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగేశ్వరరావు, టిడిపి నాయకులు శంకర్ గౌడ్ లు కేక్ కట్ చేసి సంతోషంగా తమ అభిమాన నాయకురాలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నియోజవర్గ అభివృద్ధి కోసం ఎంతో పరితపించి శ్రమించారన్నారు. ఆనాడు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి నేటికీ ప్రజలు మరువ లేదన్నారు. తండ్రి చూపిన బాటలో తండ్రికి తగ్గ కూతురుగా నేడు ఎంపీ బైరెడ్డి శబరమ్మ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు.

## తుడా టవర్స్ నిర్మాణ పనులు గడువులో పూర్తి చేయాలి.
## ఉపాధ్యక్షులు ఎన్ మౌర్య.



**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 4పల్లె వెలుగు** తిరుపతి పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న తుడ టవర్స్ నిర్మనా పనులు గడువు లోపు పూర్తి చేయాలని తుడ ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శనివారం తుడ కార్యాలయంలో టవర్స్ పనుల పురోగతిపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నిర్మాణ పనుల పురోగతిపై అధికారులు వివరించారు. ఈ సందరరేగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తుడ టవర్స్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అన్నారు. ఫిబ్రవరి లోపు మోడల్ ప్లాన్, ఎగ్జిబిషన్ స్టాల్ నిర్మాణ పనులు పూర్తి చేస్తే వేలం నిర్వహించేందుకు వీలుంటుందని అన్నారు. ఆదిశగా అధికారులు అందరూ నిత్యం పనుల పర్యవేక్షణ చేయాలని అన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో సెక్రటరీ వెంకట నారాయణ, కృషా? రెడ్డి, ఈ.ఈ.రవీంద్ర, నిర్మాణ సంస్థ ప్రతినిధి సునీల్, తదితరులు ఉన్నారు.



## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు.
## తాసిల్దార్ చంద్రశేఖర్ నాయక్



**జూపాడుబంగ్లా డిసెంబర్ 4 పల్లె వెలుగు** గ్రామాలలో ఎంతో కాలంగా పరిష్కారం కాని సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులో నిర్వహిస్తుందని తాసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ అన్నారు. మండలంలోని తరిగోపుల గ్రామంలో సర్పంచ్ అంజనమ్మ అధ్యక్షతన శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందరరేగా తాసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన సమస్యలను గడుపులోపు పరిష్కారానికి కృషి చేస్తామని తాసిల్దార్ తెలిపారు. అనంతరం వివిధ సమస్యలపై రైతులు 5 అర్జీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గిరీశ్వర్ రెడ్డి, ఎం నారాయణరెడ్డి, ఎం మహేశ్వర్ రెడ్డి, జిల్లా సర్వేర్, డిప్యూటీ తాసిల్దార్ నాగన్న, వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.



## మాండ్ర.శివానందరెడ్డి, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వేంపెంట గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం
### -టిడిపి నాయకులు



**పాములపాడు జనవరి 04పల్లె వెలుగు** -పాములపాడులోని, వేంపెంట గ్రామపంచాయతీని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య,లను సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు కోరారు. ఈ సందరరేగా వేంపెంట టిడిపి నాయకులు %ఉ% అంతర్జాతీయ సమావేశ సేవకుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలోని మెయిన్ రోడ్డు, చంద్ర.పుల్లారెడ్డి స్తూపం నుండి సుంకులమ్మ కొట్టాల వరకు, ఇంకా గ్రామంలోని వీధులకు సిసి రోడ్లు వేయాలని, గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య(పిహెచ్సి) కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, సొంతభవనాలు లేని 5 అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలని, రైతుల కొరకు కే.సి. కెనాల్ కు వాటర్ బాక్స్ ఏర్పాటు చేయాలని, మిగతా గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మాండ్ర.శివానందరెడ్డి, గిత్త.జయసూర్య లను కోరగా వారు సానుకూలంగా స్పందించి, మీకు గ్రామానికి ఎల్లవేళల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజు,వేమా రెడ్డి,బోనాల భాస్కర్,స్వాములు,రమేష్ రెడ్డి,గాండ్ల రాజేష్, గాండ్ల ప్రసాద్,బోనపల్లె వినయ్,గూడెం మనిరాజు, నులక యువరాజు, చిన్నస్వామి ఆచారి, జనసేన శేషు,అలి భాష,నెత్తికొప్పుల రత్నాకర్, ఎగ్గొని రాముడు, మౌలాలి,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## జనవరి 6న ఉండి నియోజకవర్గంలో మంత్రి నారా లోకేష్ పర్యటన: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 4 పల్లె వెలుగు** జనవరి 6న ఉండి నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రానున్న రాష్ట్ర ఇనార్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్ మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేష్ పర్యటన ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. జనవరి 6వ తేదీన గన్నవరం విమానాశ్రయం నుండి ఉదయం 8:40 గం.లకు రోడ్డు మార్గాన బయలుదేరి ఉదయం 10:30 గం.లకు ఉండి జడ్పీ హైస్కూల్ కు చేరుకుంటారు. అధునాకరించిన108 సంవత్సరాల హై స్కూల్ భవనాన్ని, క్రీడా సౌకర్యాలను ప్రారంభిస్తారు. అనంతరం ఉ.11.00 గం.లకు ఉండి హై స్కూల్ నుంచి బయలుదేరి పెద్ద అమిరం భీమవరం ప్రవేశ ద్వారం వద్ద ఏర్పాటుచేసిన రతన్ టాటా కాంస్య విగ్రహాన్ని ప్రారంభించి, అనంతరం రతన్ టాటా మార్గ్ గా నామకరణ చేసిన భీమవరం ఉండి లింక్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం ఉ.11.30 గంటలకు ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఓపెన్ ఆడిటోరియం లో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొంటారు. అక్కడే ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో పాల్గొని, అనంతరం ఏఐసిటిఇ ఐడియా ల్యాబ్ ను సందర్శిస్తారు. మ.12.30 గంటలకు ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల నుండి బయలుదేరి శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష?ంరాజు గృహానికి చేరుకుని, విందును స్వీకరిస్తారు. మ.1.30 గంటలకు ఉప సభాపతి గృహం నుండి బయలుదేరి కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ గృహానికి మ.1.50 గంటలకు చేరుకుంటారు. తిరిగి మ.2.00 గంటలకు భీమవరం నుండి రోడ్డు మార్గాన బయలుదేరి విజయవాడ వెళ్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. సంబంధిత అధికారులు కలిసికట్టుగా పనిచేసి కార్యక్రమం విజయవంతానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు

## అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లల శారీరక మానసిక అభివృద్ధి

**కొత్తపల్లి: జనవరి 04పల్లె వెలుగు** అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారం ద్వారా పిల్లల శారీరక, మానసిక అభివృద్ధి జరుగుతుందని ఎంపీడీఓ మేరి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని 2వ అంగన్వాడీ కేంద్రంలో. గువ్వలకుంట్ల అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఈసీసీ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో అందించే మంచి పౌష్టికాహారంతో పిల్లలు, మేధోశక్తికి, శారీరక, మానసిక అభివృద్ధిచెందుతారన్నారు. అదేవిధంగా పెరుగుదలపై అనుసరించే పద్ధతులు, మెటీరియల్, ఆట,పాట, కథలు, సృజనత్మాకతపై తల్లులకు అవగాహన కల్పించామన్నారు. పిల్లలను తప్పకుండా అంగన్వాడీ కేంద్రాల పంపించాలని సూచించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ బోయేజ్బాబు, సర్పంచు లక్ష్మీదేవి, టీచర్లు రామాంజనేయులు, లోకేంద్రనాథ్. అంగన్వాడీ కార్యకర్తలు పీ.సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.



## రీడాకారులు స్నేహభావంతో మెలగాలి
### - మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, రాష్ట్ర ఒలంపిక్స్ సంఘం అధ్యక్షుడు పురుషోత్తం



**కర్నూలు పల్లె వెలుగు** .......క్రీడాకారులు అంకితభావంతో పోటీల్లో పాల్గొంటేనే విజేతలుగా నిలుస్తారని మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, రాష్ట్ర ఒలంపిక్స్ సంఘం అధ్యక్షుడు పురుషోత్తం లు అన్నారు.శనివారం దినదేవరపాడు సమీపంలోని కేఈ నివాసంలో 50వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలబాలికల కబడ్డీ రెండవ రోజు పోటీలను వారు ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించారు.ఈ సందరరేగా మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ మాట్లాడుతూ తనకి సంవత్సరాలుగా రాష్ట్రంలో కబడ్డీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నానని అన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటమిలను సమానంగా తీసుకొని పోటీల్లో రాణించాలన్నారు. అనంతరం రాష్ట్ర ఒలంపిక్ సంఘం అధ్యక్షులు పురుషోత్తం మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగే ఫిదా సూర్తిని ప్రదర్శించి విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు.కబడ్డీ అభివృద్ధి కోసం కేఈ ప్రభాకర్ నిరంతరం కృషి చేయడం ప్రశ్నించేదగ్గ విషయం అన్నారు.లైట్ వెల్తురులో పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు,కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కేఈ జగదీష్ కుమార్,శ్రీనివాసులు,రాష్ట్ర కబడ్డీ సంఘం కార్యదర్శి కుమారి పద్మజ బాల,రాష్ట్ర జూడో సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీధర్,రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి,జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మల్లికార్జున రెడ్డి,శుభకర్ , రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


# నంద్యాల లో గంజాయి ముఠా అరెస్ట్





## -5 కేజి ల గంజాయిని స్వాధీనము

**నంద్యాల క్రైమ్ . జనవరి 04 . పల్లె వెలుగు**):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు, నంద్యాల డిఎస్పీ శ్రీనివాస రెడ్డి ఆద్వర్యంలో నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ సిఐ ఈశ్వరయ్య , వారి సిబ్బంది ఎస్ఐ గంగయ్య యాదవ్,కే. హరినాధరెడ్డి, చంద్ర శేఖర్, అయూబ్ ఖాన్, జిలానీ బాష,రామ్ గోపాల్ నాయుడు, గంగాధర్, వారి సహకారముతో శనివారం సాయంత్రము జింకల మద్దిలేటి బోయలకుంట్ల గ్రామము, సిరివెళ్ల మండలము మరియూ బొంత శ్రీనివాసులు మహాదేవపురం గ్రామము, సిరివెళ్ల మండలము 3) షేక్ యూసుఫ్ అయ్యలూరిమెట్ట, నంద్యాల మండలము, అను వారిని నంద్యాల తాలూకా సిఐ పై తెలిపిన ముద్దాయిలను అరెస్టు చేసి వారి నుండి 5 కేజి ల గంజాయిని స్వాధీనము చేసుకొనడమైనది. ఇందులో ప్రధాన ఏ1 ముద్దాయి అయిన జింకల మద్దిలేటి తండ్రి: జింకల శివుడు అను అతనికి సామర్లకోటకు చెందిన వాసు అను అతనితో పరిచయం ఉంది, అతని సహాయముతో రైలు ద్వారా గంజాయిని తెప్పించుకొని, నంద్యాల మరియు చుట్టూ ప్రక్కల గ్రామములలో ఏ2 ముద్దాయి బొంత శ్రీనివాసులు తో కలిసి గంజాయిని చిన్ని చిన్ని పాకెట్ లుగా చేసుకొని అమ్ముకొని సొమ్ము చేసుకుంటూ ఉంటాడు. ఈ ముద్దాయి అయిన షేక్ యూసుఫ్ కు గంజాయి ఇస్తూ ఉండగా, నంద్యాల తాలూకా పోలీసు వారు తన సిబ్బంది సహాయముతో అరెస్టు చేయడమైనది. ఏ1 ముద్దాయి అయిన జింకల మద్దిలేటి పై గతములో అవనిగడ్డ లోనూ మరియూ మహానంది పోలీసు స్టేషన్ లోనూ ఇతనిపై గంజాయి కేసులు కలవు.ముద్దాయిల అరెస్టులో కీలక పాత్ర పోషించిన నంద్యాల తాలూకా సిఐ ఆర్. ఈశ్వరయ్య ని మరియు వారి సిబ్బందిని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా , మరియూ నంద్యాల డిఎస్పీ శ్రీనివాస రెడ్డి ప్రత్యేకముగా అభినందించడ మైనది .గంజాయికి సంభందించిన సమాచారము కొరము 1972 నెంబర్ కి డయాల్ చేసి సమాచారము ఇవ్వవల సినదిగా, అట్లు సమాచారం ఇచ్చిన వారి వివరములు గోప్యముగా ఉంచబడునని పోలీసు వారు తెలియ జేయడమైనది.



# పాములపాడు లో ఘనంగా ఎంపీ- డాక్టర్ బైరెడ్డి శబరి 41వ జన్మదిన వేడుకలు



**పాములపాడు జనవరి 04 పల్లె వెలుగు** పాములపాడులోని, టిడిపి కార్యాలయంలో ప్రభుత్వ టెలికామ్ అడ్వైజరి కమిటీ మెంబర్ %ఽ% నియోజకవర్గ యువ నాయకులు కురవ.రమేష్ ఆధ్వర్యంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి-41వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని నాయకుల, కార్యకర్తల మధ్యన భారీ కేక్ను కట్ చేసి, ఒకరికి ఒకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు.ఈ ప్రభుత్వ టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ కురువ.రమేష్, తదితర నాయకులు మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఖ్యాతిని దేశ, విదేశాల్లో వెలుగెత్తి చాటుతున్న మా అభిమాన నాయకురాలు, నిరంతర ప్రజా సేవకురాలు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కి పుట్టినరోజు సందర్భంగా ఇవే మా హార్థిక శుభాశీస్సులు తెలియజేశారు.భారత దేశం, అంతర్జాతీయ వేదికలపై డాక్టర్ బైరెడ్డి శబరి అని సంభోదిస్తుంటే ఆ కిక్కే వేరప్పా అన్నారు.బైరెడ్డి అంటే బ్రాండే కాదు వైబ్రేషన్ కూడా, ఆ వైబ్రేషన్ క ృషా?నది ఒడ్డున ఉన్న ముచ్చుమర్రి గ్రామంలో కదిలి రాష్ట్ర అసెంబ్లీ, ఢిల్లీలోని భారత పార్లమెంట్, అమెరికాలోని ఐక్యరాజ్య సమితి సమావేశాల్లో, ఆస్ట్రేలియాలోని వెలో బోర్న్ విక్టోరియన్ పార్లమెంట్ వేదికలలో డాక్టర్ బైరెడ్డి శబరి అనే పదం వినగానే వైబ్రేషన్ అవుతోందన్నారు. భారత దేశం అత్యుత్తమ వేదిక పార్లమెంట్ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా లోక్ సభలో డాక్టర్ బైరెడ్డి శబరిని గొప్పగా ప్రశంసిస్తుండగా లోక్ సభలో తోటి ఎంపీల బల్లలు తడుస్తూ, ఆనందం వ్యక్తం చేస్తూ మా ఎంపీ- డాక్టర్ బైరెడ్డి శబరి కి సంఘీభావం తెలుపుతున్నప్పుడు ఆ కిక్కే వేరప్పా అని అన్నారు. ఈ కార్యక్రమంలో మిట్టకందాల గ్రామ సర్పంచ్ చింతల.నారాయణ, ఎర్రగూడూరు బాలిశ్వర్ రెడ్డి, క ృష? నగర్ గ్రంధివేముల.పీరయ్య, చెలిమిల్ల లోకేష్, పాములపాడు గాండ్ల. సుబ్బరాయుడు, రుద్రవరం జాలా.క ృష?డు, జాలా. రామ్మోహన్, రామక్రిష?, పాములపాడు కురువ.నాగరాజు, గోపాల్, సునీల్, చింటూ, గొల్ల. ఈశ్వర్, ట్రైలర్ వెంకటస్వామి, బాలస్వామి, జంబులయ్య, రామక ృష?, నంద్యాల జిల్లా లారీ డ్రైవర్ల యూనియన్ ప్రధాన కార్యదర్శి- కలబండి.గోపాల్,గుండి.రవి కుమార్,వెంకటేశ్వర్లు, ప్రైవేట్ టీచర్ గోవిందు, తదితరులు పాల్గొనడం జరిగింది

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మిడ్ డే మీల్స్ ప్రారంభించిన 'ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

## విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి: ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 4, పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని ఎద్దుల పాపమ్మ జూనియర్ కళాశాలలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మిడ్ డే మీల్స్ పథకం ప్రారంభించడం చాలా సంతోషకరంగా ఉందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం ఆమె డొక్కాసీతమ్మ మిడ్ డే మీల్స్ పథకాన్ని ఆళ్లగడ్డ జూనియర్ కళాశాలలో ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ విద్యార్థిని, విద్యార్థులకు భోజనం వడ్డించి, వారితో పాటు కూర్చొని భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన మంత్రి లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, సీఎం నారా చంద్రబాబు నాయుడు లకు నా తరపున, పిల్లల తల్లిదండ్రుల తరపున క ృతజ్ఞతలు తెలియ జేస్తున్నా నన్నారు. గత ఐదు సంవత్సరాలు వైసీపీ ప్రభుత్వంలో అడుక్కు తినే ఆంధ్రప్రదేశ్ ను చూసామని, ఎన్డీఏ కూటమి ఏర్పడిన తర్వాత అన్నపూర? ఆంధ్రప్రదేశ్ గా పేద ప్రజలకు ఆకలి తెలియకుండా చూసుకున్న ఏకైక ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ కళాశాలలో అమలు చేస్తున్నారని 1,48,419 మంది పేద విద్యార్థులకు ఆకలి తీర్చనున్న మధ్యాహ్న భోజన పథకం అని ఈ సంవత్సరానికి 27 కోట్ల 39 లక్షలు వచ్చే విద్యా సంవత్సరానికి 85 కోట్ల 84 లక్షల ఖర్చు చేయనున్నట్లు డొక్కా సీతమ్మ స్ఫూర్తిని కొనసాగించేలా పథకాన్ని అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు అలాగే పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆరు నెలల్లో కొత్త రూములు కట్టించి విద్యార్థిని విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూసుకుంటామని, అలాగే త్రాగు నీటి సౌకర్యం లేదని యాజమాన్యం తెలుపడం జరిగిందని వెంటనే కొత్త వాటర్ ప్లాంట్ ను కట్టిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.







## పాఠశాల ర్యాంకింగ్ ను మెరుగుపరచుకోండి

### -పదవ తరగతి పరీక్షల ఉత్తీర?తా శాతాన్ని పెంచేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోండి

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల ప్రతినిధి. జనవరి 04 . పల్లె వెలుగు** :జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి పాఠశాల ర్యాంకింగ్ ను మెరుగుపరచుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కానారేన్స్ హాల్ నుండి వీడియో కానారేన్స్ ద్వారా పాఠశాల ర్యాంకింగ్, పదవ తరగతి పరీక్షల ఉత్తీర?త శాతంపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిఈఓ జనార్దన్ రెడ్డి, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పాఠశాలల్లోని విద్యార్థుల అభ్యాస పనితీరు, టాయిలెట్లు, త్రాగునీటి వసతి, కిచెన్ గార్డెన్స్, లైబ్రరీ బుక్స్, ఇష్యూ రిజిస్టర్ తదితర చిన్న చిన్న మౌలిక సదుపాయాలపై పాఠశాలల వారీగా స్టార్ రేటింగ్ ఇవ్వడం జరుగుతుందని ఇందుకు అనుగుణంగా పాఠశాలల రేటింగ్ స్థాయిని మెరుగుపరుచుకోవాలని హెడ్మాస్టర్ లను సూచించారు. పాఠశాలలో చిన్న చిన్న మౌలిక వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్టు తన ద ృష్టికి వచ్చిందని వసతుల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. తాను ఇకపై పాఠశాలల ఆకస్మిక తనిఖీల్లో పాఠశాలల రాంకింగ్ ను హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులతో సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఉత్తీర?త శాతంపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. వచ్చేవారం నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షల అంశంపై ప్రతివారం సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు.

## 19న గిరిజన ఆదివాసి సమ్మేళన సభ

### -పోస్టర్లు ఆవిష్కరించిన గిరిజన ప్రజా సమాఖ్య నేతలు

**విజయవాడ. జనవరి 04 .పల్లె వెలుగు**

ఈనెల 19వ తేదీన గిరిజన ఆదివాసి సమ్మేళన సభ విజయవాడ వేదికగా నిర్వహిస్తున్నట్లు గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు మల్లికార్జున నాయక్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ తెలిపారు. శనివారం విజయవాడ గాంధీ నగర్ నందు ప్రెస్ క్లబ్లో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా గోడ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ప్రజా సమాఖ్య, గిరిజన విద్యార్థి సమాఖ్య జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే గిరిజన ఆదివాసి సమ్మేళన సభ జయప్రదం చేయాలని ఆయన గిరిజనులకు పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్, ఏపీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకర్రావు, కేరళ ఐజి లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపీ సీతారాం నాయక్ మరియు ప్రముఖ నేతలు హాజరవుతున్నారన్నారు. అదేవిధంగా గిరిజన సంస్క ృతి సంప్రదాయాలతో గిరిజన కళాబ ృందం చే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. గిరిజన ప్రజల జీవన ప్రమాణం స్థాయిని పెంచే లక్ష్యంతో గిరిజనుల ఆత్మగౌరావానికై జరిగే గిరిజన ఆదివాసి సమ్మేళన సభకు వేలాదిగా గిరిజన ఆదివాసిలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైదా నాయక్, రాయలసీమ జిల్లాల ఇన్చార్జి రవీంద్ర నాయక్, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు శివ నాయక్, రాష్ట్ర యువజన అధ్యక్షుడు హనుమంతు నాయక్, రంగారావు, ఇస్లావత్ హనుమంతు నాయక్, భాస్కర్ నాయక్ తదితరులు జిపిఎస్ వివిధ జిల్లాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## భవిత సెంటర్లో ఘనంగా బ్రెయిలీ దినోత్సవ వేడుకలు

**పాములపాడు జనవరి04 పల్లె వెలుగు** -: మండల కేంద్రమైన పాములపాడు లో గల స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన భవిత కేంద్రంలో బ్రెయిలీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఎంఈఓ 2 అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో హై స్కూల్ సిబ్బంది దివ్యాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంఈఓ సుభాషిని మాట్లాడుతూ అంద విద్యార్థులకు పెరిగి బ్రెయిలీ అందించిలిపిని గురించి తెలుపుతూ ఈ లిపిలో అంద విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నతమైన స్థాయిలో రాణిస్తున్నారని అన్నారు అంద విద్యార్థులు సాధారణ విద్యార్థులతో సమానంగా రాణిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో దామరేకుల రవి రంగారెడ్డి రాజశేఖర్ గోపాల్ సాయిరాం శారద మనోరంజని విజయలక్ష్మి ఆర్పీలు శంషుద్దీన్ రామమూర్తి తదితరులు పాల్గొన్నారు




## నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ కల్పనే లక్ష్యం




### ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 4, పల్లె వెలుగు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వ ృద్ధి సంస్థ నిర్వహించే జాబ్ మేళా ద్వారా, సోలార్ ప్లాంట్ ద్వారా నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పేర్కొన్నారు. శనివారం ఆళ్లగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హాజరయ్యారు. మూడు ప్రైవేటు కంపెనీలు జాబ్ మేళ నిర్వహించగా 55 మంది నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు. ఇందు లో 26 మంది కి ఉద్యోగ అవకాశలు లభించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ ఈపాటికే ఆళ్లగడ్డలో 200 ఉద్యోగాలకు పైగా ఇప్పించడం జరిగిందని, ఇంకా సోలార్ ప్లాంట్లో కూడా ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుందని ఆమె తెలిపారు. అనంతరం జాబ్ లు వచ్చిన యువతి, యువకులకు అపాయింట్మెంట్ ఆర్డర్స్ కాపీలు ఆమె అందించారు.

## లక్ష్మాపురం లో ఘనంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి జన్మదిన వేడుకలు.

**నందికొట్కూరు / లక్ష్మాపురం జనవరి 4 పల్లె వెలుగు** నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరమ్మ జన్మదిన వేడుకలను శనివారం పగిడాల మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో టిడిపి నాయకులు సురేష్ రెడ్డి, మహమ్మద్ భాషా, ఉర్దూ స్కూల్ కమిటీ చైర్మన్ ఇమ్రాన్, పెద్ద మద్దిలేటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు బాణసంచా పేల్చి ఆనందోత్సవాల నడుమ కేక్ కట్ చేసి తమ అభిమాన నాయకురాలు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తనయురాలు ఎంపీ బైరెడ్డి శబరి కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అభిమానులు, ఎంపీ వర్గీయులు ముగ్గ శేఖర్, కుమ్మరి లక్ష్మన్న, పగడం శేఖర్, రమణ, పుష్పరాజ్, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు

### నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు

**కర్నూలు పల్లె వెలుగు** .... నగర ప్రజలకు రానున్న వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగానే పకడ్బందీ చర్యలు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. శనివారం మునగాలపాడులోని తాగునీటి సరఫరా (పంపింగ్ స్టేషన్) కేంద్రాన్ని కమిషనర్ పరిశీలించారు. వేసవి కాలంలో తాగినీటి ఎద్దడి ఏర్పడకుండా, అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని పేర్కొన్నారు. నిరుపయోగంగా ఉన్న మోటార్లను వెంటనే మరమ్మతులు చేపట్టి, అవసరమైన కొత్త యంత్రాలు, ఇతర మెట్రియల్ ఆవశ్యకత ముందుగానే గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో డిఈఈ నరేష్, ఏఈ ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# బియ్యం సేకరణ అధికారులు వేగవంతం చెయ్యాలి

## జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 4 పల్లె వెలుగు** బియ్యం సేకరణ వేగవంతంగా జరగాలని సంబంధిత శాఖల అధికారులును జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు

శనివారం కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జిల్లాలోని ఉన్న 14 గిడ్డంగులు యజమానులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైస్ మిల్లులో మరఆడిన బియ్యాన్ని త్వరితగతిన దిగుమతి అయ్యేలా తగిన హమాలీలను సమకూర్చుకొని బియ్యం దిగుమతి ఆటంకాలు లేకుండా చూడాలన్నారు. గిడ్డంగుల నిర్వహణలో ఏటువంటి అవకతవకలు లేకుండా సమగ్రంగా నిర్వహించాలని ఆదేశించారు. ఇతర జిల్లాలకు పంపవలసిన బియ్యాన్ని సకాలంలో సక్రమంగా సరఫరా చేయాలని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గిడ్డంగులన్నీ రాష్ట్ర ఎస్ డబ్ల్యూ ఎస్ సి స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ నోడల్ ఏజెన్సీగా ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి నిర్వహించాలన్నారు. ఎస్ డబ్ల్యూ సి రీజినల్ మేనేజర్ ను జిల్లాలోని సంబంధిత 9 గిడ్డంకులు ఇన్వెస్టింగ్ గిడ్డంగులు వారితో సంప్రదింపులు జరిపి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒప్పందం కుదుర్చుకుని ప్రభుత్వ ఆదేశాల



ప్రకారం నిర్వహణను భద్రతా ప్రమాణాలను అనుగుణంగా చేపట్టాలని రీజనల్ మేనేజర్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎం సివిల్ సప్లై అధికారి టి.శివరామ ప్రసాద్, రీజనల్ మేనేజర్ జి.భాను మూర్తి, గిడ్డంగుల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

## గోకులం షెడ్ల నిర్మాణాలు ఎందుకు పూర్తి, చేయించలేకపోతున్నారు



**కొత్తపల్లి: జనవరి 4 పల్లె వెలుగు** మండలంలోని గ్రామాలలో నిర్మాణంలో ఉన్న గోకులం షెడ్ల నిర్మాణాలు ఎందుకు పూర్తి చేయించలేకపోతున్నారని ఉపాధి హామీ అధికారులపై ఆత్మకూరు క్లస్టర్ ఏపీడీ అన్వరాబేగం ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండల పరిధిలోని వీరాపురం, గువ్వలకుంట్ల, కొత్తపల్లి, నందికుంట గ్రామాలలో నిర్మాణంలోఉన్న గోకులం షెడ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 22 మంది రైతులకు గోకులం షెడ్లు మంజూరు అయ్యాయన్నారు. అందులో వీరాపురం 4, గువ్వలకుంట్ల 1, కొత్తపల్లి 2, నందికుంట 1నిర్మాణంలో ఉన్నాయన్నారు. నిర్మాణంలో ఉన్న షెడ్లను ఈనెల 9 వ తేదిలోపు పూర్తిచేయించాలని సూచించారు. అధికారులు నిద్రపోతున్నారఅని నిర్మాణంలో పూర్తికాకపోవడంతో అసంత ృప్తి వ్యక్తం చేశారు. త్వరగా నిర్మాణాలు పూర్తిచేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉపాధి హామీ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని నిర్మాణాలు పూర్తిచేయించాలని హెచ్చరించారు. వీరి వెంట ఉపాధిహామీ అధికారులు ఉన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా ఈసీసీఈడే

**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 4 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణం బాలాజీ వీధి లోని15వ అంగన్వాడీకేంద్రంలో ఈ రోజు ఉదయం 11-00 గంటలకు ఈ సి సి ఈ రోజును ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సెంటర్ పరిధి లోని ఫ్రీ స్కూల్ పిల్లల తల్లులు ,పిల్లలు, గరపేతులు, బాలింతలు పాల్గొన్నారు.ఈ సందరరేగా 15వ సెంటర్ అంగన్వాడీ టీచర్ జి.అరుణ కుమారి మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్య గురించి అంగన్వాడీ లో జరిగే ఫ్రీ స్కూల్ కార్యక్రమాల గురించి తల్లులకు తెలుపుతూ 3 సంవత్సరాలు నిండిన పిల్లలను కచ్చితంగా అంగన్వాడీ కేంద్రానికి.పంపాలని అంగన్వాడీ కేంద్రములో.పిల్లలకు పాలు గుడ్లు.భోజనం ప్రతి రోజు అందిస్తున్నామని అలాగే పిల్లలకు అన్ని రకాల ఆట వస్తువులు %ౖూ ౖూ%2. బుక్స్ మరియు. ఆట పాట కథలతో కూడిన నాణ్యమైన విద్యను



అందిస్తున్నామని కావున తల్లులు అందరూ 3సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని కోరారు ఈ కార్యక్రమంలో 17,19 సెంటర్ ల్లకు.చెందిన టీచర్లు జి సుశీలమ్మ మరియు ఏ విజయ 15.వ సెంటర్ ఆయా జయలక్ష్మి పాల్గొన్నారు.

## క్రిస్టియన్ జేపీసీ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం

**పల్లె వెలుగు డిసెంబర్ 04**డోన్ డివిజన్ క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ వారి నూతన సంవత్సర 2025 డైరీని రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మాత్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ప్రెసిడెంట్ ఆదాం, వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, జనరల్ సెక్రటరీ జాన్సన్ బాబు, జాయింట్ సెక్రెటరీ ప్రశాంత రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, 21 వ వార్డు కౌన్సిలర్



షాదిక్, పాస్టర్లు నిత్యానందం, దేవ సహాయం, ప్రకాష్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం లో సాంస్కృతిక కార్యక్రమాలు



**శ్రీశైలం. జనవరి 04 . పల్లె వెలుగు** :శ్రీశైలం లో సాంస్కృతిక కార్యక్రమాలు దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా శనివారం భరతకళ క్షేత్రం, హైదరాబాద్ వారిచే సంప్రదాయ న ృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ న ృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమములో శివతాండవ న ృత్యరూపకాన్ని లాస్య, చారుశ్రీ, నైనిక, యుక్త, మౌక్తిక,



వైష?వి, అభిర, శ్రీక ృతి, అక్షర దీక్ష, శ ృతి, రమ్య, శ్వేత, కల్యాణి తదితరులు న ృత్యప్రదర్శన చేయనున్నారు.శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లల శారీరక మానసిక అభివృద్ధి

**కొత్తపల్లి: జనవరి 4 పల్లె వెలుగు** అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారం ద్వారా పిల్లల శారీరక, మానసిక అభివ ృద్ధి జరుగుతుందని ఎంపీడీఓ మేరి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని 2వ అంగన్వాడీ కేంద్రంలో. గువ్వలకుంట్ల అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఈసీసీ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో అందించే మంచి పౌష్టికాహారంతో పిల్లలు, మేధోశక్తికి, శారీరక, మానసిక అభివ ృద్ధిచెందుతారన్నారు. అదేవిధంగా పెరుగుదలపై అనుసరించే పద్ధతులు, మెటీరియల్, ఆట,పాట, కథలు, స ృజనత్మాకతపై తల్లులకు అవగాహన కల్పించామన్నారు. పిల్లలను తప్పకుండా అంగన్వాడీ కేంద్రాల పంపించాలని సూచించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ బోయేజ్బాబు, సర్పంచు లక్ష్మీదేవి, టీచర్లు రామాంజనేయులు, లోకేంద్రనాథ్. అంగన్వాడీ కార్యకర్తలు పీ.సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వర్ణోత్సవాల వేడుక...

### స్వర్ణోత్సవంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం... బుడ్డా స్వర్ణోత్సవాలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బుడ్డా...

**ఆత్మకూరు జనవరి 04 పల్లె వెలుగు** ప్రభుత్వ జూనియర్ కళాశాల 50 సంవత్సరాలు పూర్తయిన సందరరేగా స్వరో?త్సవ వేడుకలు జరపడం, అందులో తాను పాల్గొనడం పూర్వజన్మ సుక ృతమని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల స్వరో?త్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. జనవరి 4, 5వ తేదీల్లో స్వరో?త్సవ వేడుకలను పూర్వ విద్యార్థులు అందరు కలిసిశనివారం ఉదయం స్వరో?త్సవ వేడుకల గుర్తుగా శిలఫలకాన్ని స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా



హాజరైన బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 50 ఏళ్ల చరిత్ర కలిగిన ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వపు విద్యార్థులతో కలిసి వేడుకల్లో పాలు పంచుకోవడం తన పూర్వజన్మ సుక ృతమని అన్నారు. తమ పిల్లల ఎదుగుదలలో తల్లిదండ్రులు ఎంత శ్రద్ధచూపుతారో ఉపాధ్యాయులు కూడా తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చదువులు బోధిస్తారని ఎమ్మెల్యే బుడ్డా పేర్కొన్నారు. 1974 సంవత్సరం నుంచి 2025 సంవత్సరం వరకు 50 సంవత్సరాలు పూర్తయిన సందరరేగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. కళాశాల యాజమాన్యం పూర్వ విద్యార్థులు కలిసి ఈ సందరరేగా మొదటి 1974వ సంవత్సరం బ్యాచ్ని అందరూ కలిసి సన్మానించారు. అలాగే ప్రస్తుతం మరియు పూర్వ లెక్చరర్ లను కూడా పూర్వ విద్యార్థులు అందరు కలిసి సన్మానించారు.

## ప్రైవేట్ పాఠశాలల కు ఎలాంటి సమస్యలున్న వాటిని పరిష్కరిస్తను



**నంద్యాల ప్రతినిధి. జనవరి 04 . పల్లె వెలుగు** :అప్పుస్మ స్టేట్ చైర్మన్ మరియు గౌరవ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి నంద్యాల లలో పర్యటించారు.శాంతినికేతన్ అధినేత సుధాకర్ ఏర్పాటు చేసిన వేదిక నందు నంద్యాల జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ పి. రమణా రెడ్డి జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బా రెడ్డి , శాంతినికేతన్ అధినేత సుధాకర్ సెక్రటరీ భాస్కర్ ట్రెజరర్ హుస్సేన్ బాషా నంద్యాల, బనగానపల్లి, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, డోన్,యూనిట్ లు స్థానిక కరెస్పాండంట్ మిత్రులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల కు ఎలాంటి సమస్యలున్న వాటిని పరిష్కరించుటకు ముందుంటామని తెలిపిరి, సుధాకర్ మరియు బిజ్జం సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంఘ సంస్కర్త కార్యక్రమాలు చేసి మహిళల అభ్యున్నతికి పాటుపడిన సావిత్రి భాయ్ పూలే జయంతి సందరరేగా నంద్యాలలోని మా మహిళా కరెస్పాండెంట్స్ ను సన్మానించుకోవడం గర్వాంగా ఉందని తెలిపారు .అనంతరం ఎమ్మెల్సీ తన కుమారుడి వివాహ కార్యక్రమానికి జిల్లా సభ్యులను ఆహ్వానించడం జరిగింది.



## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు అన్నదానం.



**నందికొట్కూరు జనవరి 4 పల్లె వెలుగు** నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని శనివారం పట్టణంలోనే నిరాశ్రయుల వసతి గ ృహం నందు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వ ృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి ఆర్గనైజేషన్ కార్యదర్శి కాకరవాడ చిన్న వెంకటస్వామి, మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగేశ్వరరావు, మోటు మురళి, బంగారు వెంకటేశ్వర్లు, మాజీ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ సుకూర్మియా, కౌన్సిలర్స్ చాంద్ భాషా, లాలుప్రసాద్,సప్లయర్ సత్యనారాయణ, వి ఆర్ శ్రీను, డి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య.

**నందికొట్కూరు జనవరి 4 పల్లె వెలుగు** మండల పరిధిలోని బ్రాహ్మణ కొట్కూరు గ్రామానికి చెందిన కోయలకొండ మణిరత్నం కు సీఎం సహాయనిది కింద మంజూరైన 80,044/- రూపాయల నగదు చెక్కును శనివారం బాధితుని స్వగ ృహానికి వెళ్లి ఎమ్మెల్యే గిత్త జయసూర్య తన చేతుల మీదుగా అందించారు. మెరుగైన వైద్య చికిత్సలు చేయించుకోవాలని ఆయనకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండ్రా సురేంద్రనాథ్ రెడ్డి, ఖాతా రమేష్ రెడ్డి, హరి సర్వోత్తమ రెడ్డి ఖలీలా బేగ్, లక్ష్మీనారాయణ, రఘు, లాడెన్, అనిల్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సర్వేలను నిర్దేశించిన లక్ష్యం మేరకు త్వరితగతిన పూర్తి చేయాలి

### మహానంది సచివాలయం,ఎంపీడీవో ఆఫీస్ లను తనిఖీ చేసిన జడ్పీ సీఈవో నాసరరెడ్డి

**మహానంది జనవరి 4 పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిషా'త్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,సర్వేలను నిర్దేశించిన లక్ష్యం మేరకు త్వరితగతిన పూర్తి చేయాలని జడ్పీ సీఈవో నాసరరెడ్డి ఆదేశించారు.మహానంది లోని గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు.ఎమ్ ఎస్ ఎమ్ఈ సర్వే,హౌస్ హోల్డ్ జియో క్యాప్చర్,ఎంపీసీఐ సర్వే,పిఎసిఎస్ సర్వేలపై సచివాలయ సిబ్బందితో ఆరా తీసి పలు సూచనలు చేశారు. సర్వేలు పగడ్బందీగా నిర్వహించాలన్నారు.అనంతరం తిమ్మాపురం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు.ఎంపీడీవో,ఈవోఆర్డీ,సిబ్బందికి పలు సూచనలు చేశారు.ప్రభుత్వం చేపట్టిన సర్వేలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కార్యాలయం ఏవోలు జితేంద్ర,రామ్ గోపాల్,జెడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి,ఎంపీడీఓ మహబూబ్ దౌలా,ఈవోఆర్డి నాగేంద్రుడు, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.



### హైందవ శంఖారావానికి బయలుదేరిన కోటపాడు గ్రామస్తులు.



**సిరివెళ్ల. పల్లె వెలుగు** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల సిరివెళ్ల విశ్వహిందూ పరిషత్ ప్రకండ సహకార దర్శి నాగమల్లేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కోటపాడు గ్రామం నుండి విజయవాడలో జరిగే హైందవ శంకరానికి అధిక సంఖ్యలో హిందూ బంధువులందరూ బయలుదేరడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి దాతల సహకారంతో బయలుదేరడం జరిగిందని వారు తెలిపారు

### మహానందీశ్వర స్వామివారికి 400 గ్రాముల వెండి చెంబు విరాళం



**మహానంది జనవరి 4 పల్లె వెలుగు –** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారికి హైదరాబాద్‌కు చెందిన సూర్య ప్రకాశ్,ఉమా శంకర్ లు శనివారం 400 గ్రాముల వెండి చెంబు కానుకగా అందించారు.స్థానిక దేవస్థానం కార్యాలయానికి చేరుకుని ఆలయ ఏఈఓ మధును కలిసి వెండి చెంబు విరాళంగా అందించారు.విరాళం అందించిన దాతలకు ఆలయ అధికారులు శ్రీ కామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామివారి ప్రసాదాలు అందించి,స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించారు.





### ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కలిసిన పలువురు టిడిపి నాయకులు

**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 4పల్లె వెలుగు** ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు పుష్పగుచ్చాలు పూలమాలతో సన్మానం చేస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆళ్లగడ్డ మండల కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి మరియు రుద్రవరం మండల రంగయ్య చాగలమర్రి మండలం టిడిపి నాయకులు దొర్నిపాడు మండల టిడిపి నాయకులు ఆళ్లగడ్డ పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు మరియు ఆళ్లగడ్డ తాలూకా టీడీపీ కార్యకర్తలు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు



# టిడిపి కార్యకర్త బుల్లెట్ సురేష్ ను పరామర్శించిన ఎన్ఎండి ఫయాజ్

**నంద్యాల ప్రతినిధి:– డిసెంబర్ 04 పల్లె వెలుగు**

నంద్యాల టేక్కే ప్రాంతానికి చెందిన టిడిపి కార్యకర్త బుల్లెట్ సురేష్ ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్నాడని తెలిసిన వెంటనే టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో 15 వ వార్డు ఇన్చార్జి ఎబినేజర్ , 14వ వార్డు విక్రం (జిజ్జు) , సుబ్రహ్మణ్యం (సుబ్రి) , టోనీ , గోవింద నాయుడు తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి చంద్రబాబుకు అప్పన్న క్షేత్ర మహత్యం పుస్తకాలు

### అప్పన్న జ్ఞాపికతో సత్కరించిన గంట్ల



**విశాఖపట్నం చీఫ్ బ్యూరో జనవరి 4 పల్లె వెలుగు** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేవీ విన్యాసాలు సందర్భంగా శనివారం సాయంత్రం నగరానికి వచ్చిన నేపథ్యంలో సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు,జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. విశాఖ విమానాశ్రయము లో సింహాచల క్షేత్ర మహత్యానికి సంబంధించిన పుస్తకాలు శ్రీను బాబు సీఎం చంద్రబాబుకు అందజేశారు. అలాగే సింహాద్రి నాథుడి జ్ఞాపిక కూడా ముఖ్యమంత్రికి అందించి ఘనంగా సత్కరించారు. సింహాద్రి నాథుడు అత్యంత మహిమాన్వితులని స్వామిని నిరంతరం భక్తుడు గా సేవించుకోవడం జరుగుతుందని శ్రీను బాబు ముఖ్యమంత్రి కి తెలిపారు.సీఎం ను కలిసిన వారిలో టిడీపీ నేత పైలా ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు

### ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను మర్యాదపూర్వకంగా కలిసిన డీఎస్పీ రవికుమార్

**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 4 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను కలిసిన డీఎస్పీ రవికుమార్ సిరివెళ్ల సిఐ వంశీధర్ ఆళ్లగడ్డ రూరల్ ఎస్సై హరిప్రసాద్ శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చనందించి కేక్ కటింగ్ చేపించి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు తనను కలిసిన అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు ఆమె తెలిపారు



### శ్రీశైలం లో రద్దీరోజులందు స్పర్శదర్శనంలో మార్పులు



**శ్రీశైలం. జనవరి 04 . పల్లె వెలుగు** శ్రీశైలమహాక్షేత్రాన్ని దర్శించే భక్తుల రద్దీ రోజురోజుకు పెరుగుతున్న కారణంగాను మరియు సర్వదర్శన క్యూలైనులోని సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రద్దీరోజులందు శ్రీస్వామివారి స్పర్శదర్శన ఏర్పాటు విషయములో మార్పులు చేయబడ్డాయి.ఇక మీదట రద్దీ ఎక్కువగా ఉండే ప్రతీ శని, ఆది, సోమవారాలు మరియు ప్రభుత్వ సెలవురోజులలో కేవలం రెండు పర్యాయాలు మాత్రమే స్పర్శదర్శనానికి అవకాశం కల్పించబడుతుంది.ఈ రద్దీరోజులందు ఉదయం గం. 7.30ని.లకు మరియు రాత్రి గం.9.00లకు మాత్రమే ఈ స్పర్శదర్శనం కల్పించబడుతుంది. ఇతర సమయమంతా కూడా శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది.ఈ రద్దీరోజులలో గతంలో అమలులో ఉన్న మధ్యాహ్న కాలపు స్పర్శదర్శనం పూర్తిగా నిలుపుదల చేయబడింది.భక్తులు ఈ స్పర్శదర్శనం టికెట్లను ఆన్లైన్ ద్వారా పొందవలసి ఉంటుంది. ఒక్కొక్క విడతలో కేవలం 500 టికెట్లు మాత్రమే జారీ చేయబడుతాయి. అలాగే రద్దీ ఎక్కువగా ఉండే ప్రతీ శని, ఆది, సోమవారాలు మరియు ప్రభుత్వ సెలవురోజులలో ఆర్జిత కుంకుమార్చనలు ( సేవా రుసుము రూ.1000/- లు) అమ్మవారి ఆలయంలోని ఆశీర్వచన మండపంలో నిర్వహింపబడుతాయి.కావున భక్తులు ఈ మార్పులను గమనించవలసినదిగా తెలియజేయడమైనది. శనివారం భక్తులు భారీగా స్వామివారిని దర్శించుకున్నారు.



## కళాత్మకంగా రంగవల్లులు : బిసి రాజారెడ్డి.

**ఆంధ్రజ్యోతి వారి ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీ.**

**నంద్యాల టెక్కె మార్కెట్ యార్డ్ ఆవరణంలో జిల్లా స్థాయి ముత్యాల ముగ్గుల పోటీ నిర్వహించిన ఆంధ్రజ్యోతి యాజమాన్యం**

**ముగ్గుల పోటీకి స్పాన్సర్స్ గా వ్యవహరించిన బిసి రాజారెడ్డి**

**విజేతలుగా నిలిచిన మహిళలకు నగదు, ప్రోత్సాహక బహుమతులు పంపిణీ**

**నంద్యాల ప్రతినిధి :–డిసెంబర్: 04 పల్లె వెలుగు** ఆంధ్రజ్యోతి వారి ముత్యాల ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళా సోదరీమణులు వేసిన రంగవల్లులు ఎంతో కళాత్మకంగా ఉన్నాయని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. నంద్యాల పట్టణం టెక్కె మార్కెట్ యార్డ్ ఆవరణలో ఆంధ్రజ్యోతి వారి ముత్యాల ముగ్గుల పోటీలను శనివారం నిర్వహించారు. ఈ పోటీలకు స్పాన్సర్ గా బిసి రాజారెడ్డి వ్యవహరించి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా సోదరీమణులు వేసిన రంగవల్లులను బిసి రాజారెడ్డి పరిశీలించారు. ముగ్గుల పోటీలో 83 మంది మహిళలు పాల్గొన్నారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న చాలామంది మహిళలు ఎంతో అందంగా రంగవల్లులు వేశారు. నంద్యాల పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు కోటేష్ , మణి మంజరి, శివ లావణ్యలు న్యాయ నిరీ?తలుగా వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బిసి రాజారెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్రజ్యోతి యాజమాన్యం వారు ముత్యాల ముగ్గులు పోటీలను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. 22 ఏళ్లుగా ఆంధ్రజ్యోతి వారు ముగ్గుల పోటీలు నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. సంక్రాంతి పండుగ అంటేనే సంబరాలతో నిండిందన్నారు . నేటి ఆధునిక కాలంలో సంక్రాంతి పండుగ సంబరాలు రాను రాను కనుమరుగవుతున్నాయన్నారు. రాయలసీమ అంటే రతనాల సీమ అంటారని, అలాంటి రాయలసీమలో పండుగలు కళ తప్పుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పండుగలు వచ్చాయంటే గ్రామాల్లో కోలాహలంగా ఉండేది అన్నారు. సంక్రాంతి , ఉగాది, దసరా తదితర పండుగలను రాయలసీమలో ఎంతో ఘనంగా నిర్వహించుకునే వారన్నారు. నేడు గ్రామీణ ప్రాంతాల్లో సైతం పండుగల కళ తగ్గిపోతుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మహిళా సోదరీమణులపై ఎంతో ఉందన్నారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు వేసిన రంగవల్లులు ఎంతో ఆకట్టుకున్నాయన్నారు. మహిళలందరూ పోటీపడి ఎంతో అందమైన ముగ్గులను వేశారని అభినందించారు. పోటీలో గెలవని వారు నిరాశ చెందకుండా సూర్తిదాయకంగా ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం ముగ్గుల పోటీలో మొదటి విజేతగా



నిలిచిన మహిళకు రూ.6000 నగదు, ప్రోత్సాహక బహుమతి, రెండో విజేతకు రూ. 4000 నగదు, ప్రోత్సాహక బహుమతి, మూడో విజేతకు రూ. 3 వేల నగదు , ప్రోత్సాహక బహుమతి అందజేశారు. పోటీల్లో పాల్గొన్న మహిళలు ఎక్కువమంది అందమైన రంగవల్లులు వేయడంతో వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నిర్వాహకుల కోరిక మేరకు మరో ఇద్దరి మహిళలకు అదనంగా రూ. 2500 చొప్పున నగదు బహుమతులను బిసి రాజారెడ్డి అందజేశారు. అలాగే ఏడు మంది విజేతలకు కన్సోలేషన్ బహుమతుల కింద హాట్ బాక్సులను, పోటీలో పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ లక్ష్మణ్ , ఎడిషన్ ఇంచార్జ్ నవీన్ కుమార్ , బ్యూరో ఇంచార్జ్ కొండప్ప , నంద్యాల స్టాప్ రిపోర్టర్ గోపాలకృష? , ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ సుంకన్న , ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లీలావతి, ఆంధ్రజ్యోతి విలేకరులు సిబ్బంది మహిళలు పాల్గొన్నారు

Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105, Tekke,Nandyal- (Dist)AP Pin.code:518501 Cell No: 9849499960 9059696959